
సాక్షి
పల్నాడు
ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



ఆలయానికి విరాళం

నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెంలోని మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గుంటూరుకు చెందిన అక్షరవల్లి డెవలపర్స్ నిర్వాహకులు రూ.5,11,116 విరాళం అందజేశారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 6,034 క్యూసెక్కులు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 266 క్యూసెక్కులు వదిలారు.

దక్షిణాముఖ ఆంజనేయుడికి నాగవల్లీదళార్చన



ఫిరంగిపురం: స్థానిక సువర్చలా సమేత దక్షిణాముఖ ఆంజనేయుడికి శనివారం నాగవల్లీ దళాలతో అర్చనలు చేశారు. భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

న్యూస్‌రీల్

11నుంచి రెండో విడత మిషన్ ఇంద్రధనస్సు



నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఈనెల 11 నుంచి 16 వరకు రెండో విడత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి పేర్కొన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వారి పరిధిలోని గ్రామాల్లో సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించారన్నారు. వారందరికీ ఆరు రోజుల్లో అర్హత ఉన్నటువంటి అన్ని రకాల వ్యాక్సినేషన్ నిర్వహిస్తారని పేర్కొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి




గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) గుంటూరు జిల్లా సమావేశం శనివారం గుంటూరు వైద్య కళాశాల ఆవరణలోని సంఘ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులూ లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి కె.వి.ఎస్.శివారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లాషాఖాదరి, ఉపాధ్యక్షుడు ఒ.శ్యామ్, నగర శాఖ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.హుస్సేన్ ఖాన్, జిల్లా సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

4,428 కేసులు పరిష్కారం



గుంటూరు లీగల్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం గుంటూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 4,428 కేసులు పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.చంద్రమౌళీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు తెలిపారు. వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కడపటి సమాచారం అందేసరికి సివిల్ కేసులు 441, క్రిమినల్ కేసులు 3,744, ప్రీలిటిగేషన్ కేసులు 243 వెరసి 4,428 కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కోర్టు ప్రాంగణంలోని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ తీరును జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి చంద్రమౌళీశ్వరి స్వయంగా పరిశీలించారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.30 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 11,956 క్యూసెక్కులు విడుదలవుతోంది.

బైస్కిల్ బాబుకు ఝలక్



అరెస్టుపై సొంతపార్టీ శ్రేణుల్లోనే స్పందన కరువు

- ఆందోళనల కోసం వాట్సప్ గ్రూపుల్లో మెసేజ్‌లు
- అయినా అసలు పట్టించుకోని కార్యకర్తలు
- కనపడని నియోజకవర్గ సమన్వయకర్తలు
- అక్కడక్కడ అల్లర్లకు తెగబడ్డ తమ్ముళ్లు
- ఫలించని తెలుగుదేశం పార్టీ వ్యూహం

సాక్షి ప్రతినిధి, గుంటూరు: చంద్రబాబు అరెస్టుతో లబ్ధిపొందాలన్న తెలుగుదేశం పార్టీ వ్యూహం ఫలించలేదు. గుంటూరు జిల్లాలో నాయకులు, కార్యకర్తలతోపాటు తమ సామాజిక వర్గానికి చెందిన నేతలు, అమరావతి రైతులు అరెస్టు గురించి తెలియగానే రోడ్డుపైకి వచ్చేస్తారని భావించిన టీడీపీ అధిష్టానానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సొంత పార్టీ శ్రేణులే ఝలక్ ఇచ్చారు. తప్పు చేశారు కాబట్టే అరెస్ట్ అనివార్యమైందన్న భావన ఆ పార్టీ శ్రేణుల్లో బలంగా ఉన్నట్టు కనిపిస్తోంది. అందుకే అక్కడక్కడ కొందరు నేతలు పదిమంది కార్యకర్తలను పోగు చేసి ఆందోళన చేయడం తప్ప ఎక్కడా పెద్దగా స్పందన కానరాలేదు. అయితే చంద్రబాబును గుంటూరు హైవే మీదుగా తీసుకువస్తున్నారన్న విషయం తెలిసిన తర్వాత పార్టీ పెద్దల నుంచి పదేపదే ఫోన్లు, వాట్సప్ మెసేజ్‌లు రావడంతో కొందరు లాలుపురం, గుంటూరు ఆటోనగర్ వద్ద కొద్దిమంది కార్యకర్తలతో హడావిడి చేశారు.

పెద్ద నేతలేరీ..!

- తెనాలికి చెందిన మాజీ మంత్రి ఆలపాటి రాజా ఆందోళనల్లో కానరాలేదు. ప్రత్తిపాడుకు రామాంజనేయులును సమన్వయకర్తగా ప్రకటించినా ఆయన కూడా నియోజకవర్గంవైపు తొంగి చూడలేదు.
- స్వయంగా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలోనూ పార్టీ శ్రేణులు స్పందించలేదు.
- మరోవైపు పల్నాడు జిల్లాలోనూ మాచర్ల సమన్వయకర్త జూలకంటి బ్రహ్మారెడ్డి, గురజాల సమన్వయకర్త యరపతినేని శ్రీనివాసరావు, పెదకూరపాడు సమన్వయకర్త కొమ్మాలపాటి శ్రీధర్ కూడా ఎక్కడా కనపడలేదు.
- మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కూడా సత్తెనపల్లిలో అడ్రస్ లేరు. సాయంత్రానికి తాడేపల్లి వద్ద లోకేష్ దగ్గర మాత్రం ప్రత్యక్షమయ్యారు. అసలు నేతలే ఉత్సాహం చూపకపోవడంతో శ్రేణులూ బయటకు రాని పరిస్థితి కనపడింది.

బాబు అరెస్టుపై అన్నివర్గాల నుంచి సానుకూలత

- మరోవైపు స్కిల్‌డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేయడాన్ని తెలుగుదేశం, జనసేన మినహా అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు స్వాగతించారు. రెండురోజుల ముందు నుంచే చంద్రబాబు తనను నేడో రేపో అరెస్టు చేస్తారంటూ ప్రచారం చేసుకున్నా కూడా శ్రేణుల్లో స్పందన లేకుండా పోయింది. అవినీతి జరగడంతో అరెస్టు తప్పదన్న భావన కార్యకర్తల్లో నెలకొంది. మరోవైపు అరెస్టుకు నిరసనగా ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వస్తారన్న టీడీపీ ఆశలు నీరుగారాయి. సాధారణ ప్రజానీకం నుంచి కనీస సానుభూతి కూడా కనిపించలేదు.



తెనాలిలో దుకాణ యజమానులపై దౌర్జన్యం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



ప్రత్తిపాడులో అంబులెన్సును అడ్డుకున్న టీడీపీ నాయకులు

అధిష్టానం ఒత్తిడితో కొన్నిచోట్ల అత్యుత్సాహం

టీడీపీ అధిష్టానం నుంచి వచ్చిన ఒత్తిడితో కొన్నిచోట్ల మాత్రం నేతలు నిరసనలు, బంద్‌లకు తూతూమంత్రంగా పిలుపునిచ్చారు.

- గుంటూరు, ప్రత్తిపాడు, తెనాలి, వినుకొండ, చిలకలూరిపేట తదితర చోట్ల తెలుగుదేశం నేతలు రోడ్లపై బైఠాయించి రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలిగించారు. పోలీసులు సమన్వయంతో వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సహకరించారు.
- తెనాలిలో నిలిపిన మూడు బస్సుల అద్దాలను తెలుగు తమ్ముళ్లు పగులగొట్టారు. కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ పలుచోట్ల తెరిచి ఉన్న షాపులను బలవంతంగా మూయించారు. కొన్నిచోట్ల వ్యాపారులపై దౌర్జన్యానికి తెగబడ్డారు. మెయిన్ రోడ్డులో తెరిచి ఉన్న ఓ కిరాణా షాపు వద్దకు వెళ్లి షాపు యజమానులైన వృద్ధులపై దాడి చేశారు.
- పెదనందిపాడులోని ఎస్ఆర్‌టీ సినిమా హాలు సమీపంలో పర్చూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పుల్లగూర కిరణ్ ద్విచక్రవాహనంపై పనులకు వెళ్తుండగా టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. అతని వద్ద బైక్‌ను లాగేసుకుని ముళ్లపొదల్లో పడేశారు.
- ప్రత్తిపాడులోని నిమ్మగడ్డవారిపాలెం సెంటరులో పాతమద్రాసు రోడ్డుపై 108 వాహనాలనూ టీడీపీ నేతలు అడ్డుకున్నారు.
- గుంటూరు నగరంలో అశోక్ నగర్, కొరిటెపాడు, గుజ్జనగుండ్ల, లాడ్జి సెంటర్లో టైర్లు తగలబెట్టి ట్రాఫిక్‌ను అడ్డుకున్నారు.
- వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలులో వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ నాయకులు దాడి చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబ, అతని అనుచరులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పీజే అరుణ్ శాస్త్రి, షేక్ సలీమ్, మోర్ల కోటేశ్వరరావు, గోలి శ్రీనివాసరావుపై దాడి చేయడంతో వారు గాయపడ్డారు.
- ఇదిలా ఉంటే చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపివేసింది.

మేరిమాత పుణ్యక్షేత్రం.. శతాబ్ది వైభవం



గుణదల (విజయవాడ తూర్పు): క్రైస్తవ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం శతాబ్ది ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ గాబ్రియేలు, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు పుణ్యక్షేత్ర ప్రధానాలయం వద్ద లూర్దుమాత శతజయంతి ఉత్సవాల జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. శతాబ్ది ఉత్సవాల పుణ్యక్షేత్ర చరిత్రతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా కొండ దిగువన ఉన్న బిషప్ గ్రాసి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. అనంతరం భక్తులకు బిషప్ రాజారావు సందేశమిచ్చారు. గుణదల మాత నిష్కళంక మాతగా భక్తుల నీరాజనాలు అందుకుంటోందని పేర్కొన్నారు. లోక రక్షకుడైన క్రీస్తుకు తల్లిగా, పవిత్రమాతగా విరాజిల్లుతోందన్నారు. గుణదల పుణ్యక్షేత్రం ఈ శతాబ్ది ఉత్సవాలతో చరిత్రలో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా గుణదల మాత పుణ్యక్షేత్రం నిలిచిందన్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని స్థాపించి నాటి నుంచీ నేటి వరకూ అనేక మంది బిషప్‌లు, గురువులు ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు సత్ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఫాదర్ పసల థామస్, ఫాదర్ విజయకుమార్, ఫాదర్ కొలగాని మరియన్న, పలువురు గురువులు, మఠకన్యలు పాల్గొన్నారు.

స్కాంలు చేస్తే వదిలిపెడతారా?

- ఖర్మ ఫలితం అనుభవించాల్సిందే
- అవినీతిపై బాబు సమాధానం చెప్పాలి
- ఆధారాలతో అడ్డంగా దొరికారు
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వజం



మాచర్ల: రాష్ట్రంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసి ప్రతి పథకంలో కోట్ల రూపాయల స్కాం చేసి రెండు ఎకరాల స్థాయి నుంచి వేల కోట్ల రూపాయలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంపాదించారని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. బాబుకు అన్నివేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం పిన్నెల్లి తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో రూ.371 కోట్లు అడ్డంగా దోచుకుని పూర్తి ఆధారాలతో చంద్రబాబు దొరికిపోయారని విమర్శించారు. పక్కా ఆధారాలతో చంద్రబాబును అరెస్టు చేస్తే వాళ్ల నాయకులు గగ్గోలు పెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్పించేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. స్కాంలు చేస్తే చట్టం వదిలిపెట్టబోదని స్పష్టం చేశారు. చంద్రబాబు జీవితమే వెన్నుపోట్లని పిన్నెల్లి విమర్శించారు. అమరావతి రాజధాని పేరుతో అక్రమాలకు పాల్పడిన అవినీతి చక్రవర్తి బాబు అని పేర్కొన్నారు. ఎవరైనా ఖర్మ ఫలితం అనుభవించాల్సిందేనని పిన్నెల్లి స్పష్టం చేశారు. చంద్రబాబును చట్టప్రకారమే సీఐడీ అరెస్టు చేసిందని పేర్కొన్నారు. బాబు నిజాయితీపరుడైతే డ్రామాలాపి తన నిబద్ధతను నిరూపించుకోవాలని పీఆర్కే డిమాండ్ చేశారు. చంద్రబాబు ఐటీ నోటీసులపైనా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఢిల్లీ నుంచి లాయర్‌ను పిలిపించుకుని వ్యవస్థలను మేనేజ్ చేయడం బాబుకే చెల్లుతోందని పిన్నెల్లి విమర్శించారు. అక్రమ కేసులు పెట్టినా సీఎం జగన్ ఏనాడూ భయపడలేదని, కేసులను ధైర్యంగా ఎదుర్కొన్నారని పీఆర్కే పేర్కొన్నారు. బాబులాగా కేసులకు భయపడి హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చి అమరావతిలో తలదాచుకోలేదని, ముందుగానే అరెస్టు చేస్తే చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడలేదని పిన్నెల్లి పేర్కొన్నారు. దత్తపుత్రుడు, అద్దెపార్టీలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం బాబుకే చెల్లుతోందని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన బాబు వైఎస్ కుటుంబాన్ని ఏడిపించారని గుర్తుచేశారు. ఇప్పటికైనా బాబు కుటిల రాజకీయాలు మానుకోవాలని పిన్నెల్లి సూచించారు.

అవినీతి సూత్రధారి చంద్రబాబే

- అందుకే అరెస్ట్
- లోతుగా సీఐడీ దర్యాప్తు
- రాజకీయ కక్షసాధింపు లేదు
- చట్టం ముందు అందరూ సమానులే
- ఎమ్మెల్యే గోపిరెడ్డి స్పష్టీకరణ



విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, నాయకులు

నరసరావుపేట: గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరిట నిరుద్యోగులకు శిక్షణ ఇప్పిస్తామంటూ రూ.371 కోట్లు పక్కదారి పట్టించటంలో సూత్రధారి, పాత్రధారి అయినందునే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు చర్య అంటూ జరుగుతున్న ప్రచారాన్ని గోపిరెడ్డి ఖండించారు. రెండేళ్లుగా సీఐడీ లోతుగా దర్యాప్తు చేసిందని, చంద్రబాబు పాత్రపై స్పష్టమైన ఆధారాలు లభ్యమైనందునే అరెస్టు చేసినట్టు వివరించారు. స్కిల్ స్కామ్‌లో రూ.371 కోట్లు వివిధ షెల్ కంపెనీలకు వెళ్లి తిరిగి చంద్రబాబు ఖాతాకు చేరినట్టు సీఐడీ గుర్తించిందని గోపిరెడ్డి పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో కీలకంగా వ్యవహరించిన చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు సీఐడీ దర్యాప్తు ప్రారంభించేసరికే విదేశాలకు పరారయ్యాడని చెప్పారు. దీని వెనుక చంద్రబాబు హస్తం ఉందని, నిజాయితీపరుడైతే విదేశాలకు పారిపోవాల్సిన అవసరం ఏముందని గోపిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపు చర్యంటూ టీడీపీ నేతలు మాట్లాడడాన్ని గోపిరెడ్డి కొట్టిపారేశారు. వ్యవస్థలను మేనేజ్ చేయటంలో సిద్ధహస్తుడైన చంద్రబాబు కేసును పక్కదారి పట్టించి తప్పించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఇటీవల ఆదాయపు పన్నుశాఖ చంద్రబాబుకు జారీచేసిన రూ.118 కోట్ల నగదు లావాదేవీల నోటీసుల వ్యవహారంలో ఖచ్చితమైన దోషి అతనే గోపిరెడ్డి వెల్లడించారు. దీనిని మాఫీ చేసుకునేందుకు బాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దల వద్ద చేతులు కట్టుకొని ప్రాధేయపడిన వైనం అందరికీ తెలిసిందేనని గోపిరెడ్డి గుర్తుచేశారు. చంద్రబాబు కరడుగట్టిన ఆర్థిక నేరస్తుడని, అరెస్టులో రాజకీయ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. సమావేశంలో స్వచ్ఛాంధ్ర, మాదిగ, ముదిరాజు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.సుజాతాపాల్, కందుల ఎజ్రా, ఇ.ఎం.స్వామి, నాయకులు రామిశెట్టి కొండ, బోయిన సుబ్బారావు, షేక్ కరిముల్లా, సయ్యద్ ఫాతిమా పాల్గొన్నారు.

రేపు ఏఎన్‌యూ వ్యవస్థాపక దినోత్సవం

- పలు రంగాల ప్రతిభావంతులకు పురస్కారాలు ప్రదానం
- ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి
- వ్యవస్థాపక దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రధాన ద్వారం

ఏఎన్‌యూ(గుంటూరు): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 46, 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఈనెల 11న యూనివర్సిటీలో జరగనున్నాయి. డైక్‌మెన్ ఆడిటోరియం వేదికగా రెండేళ్ల తరువాత ఈ వేడుకలు జరుగుతుండటంతో యూనివర్సిటీ అధికారులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్సిటీని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నిర్వహణ కమిటీలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి.

పలువురికి ప్రతిభా పురస్కారాలు

సమాజంలోని పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన 22 మంది ప్రతిభావంతులకు యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవంలో పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జయప్రద రామమూర్తి(శాస్త్రీయ సంగీతం), ఎం.గిరజా శంకర్, (ఐఎఎస్ అధికారి), గద్దె మంగయ్య (విద్య, దాతృత్వ), దాసరి రామకృష్ణ(సైన్స్ అండ్ టెక్నాలజీ), డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి(వైద్యం), డాక్టర్ మాకినేని కిరణ్ (వైద్యం), ఎస్.హనుమంతరావు(కళారంగం), మాస్టార్‌జీ (సామాజిక కళా సేవా రంగం), డాక్టర్ కోయి కోటేశ్వరరావు (సాహిత్య రంగం), ఆశిరయ్య (జానపద కళారంగం), సిస్టర్ రోసలీన(సేవా రంగం) ప్రతిభా పురస్కారాలు అందుకోనున్నారు. 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎం.వేణుగోపాలరెడ్డి (గుంటూరు కలెక్టర్), మల్లాది సూరిబాబు (శాస్త్రీయ సంగీత రంగం), ఆర్.గోపాలకృష్ణ(విద్యా రంగం), డాక్టర్ గీతా రెడ్డి (మహిళా సాధికారిత), శారదా శృంగేరి (లిటరేచర్ అండ్ సేవా రంగం), డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ(పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ రంగం), ఆచార్య వడ్లమూడి విజేత (ప్రత్యేక ప్రతిభా రంగం), డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ(ప్రజా వైద్య రంగం), జయరాజు(జానపద సంగీతం), సయ్యద్ మౌలాలి(గ్రామీణ పారిశ్రామిక రంగం), దర్శనం మొగలయ్య (కళారంగం) ప్రతిభా పురస్కారాలు అందుకోనున్నారు. వీరితోపాటు యూనివర్సిటీ కళాశాలల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ జర్నల్స్ ప్రచురించిన అధ్యాపకులకు బెస్ట్ రీసెర్చర్ అవార్డు, బెస్ట్ గవర్నమెంట్ అప్రూవ్డ్ పేటెంట్ అవార్డులు ప్రదానం చేయనున్నారు.

వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విశిష్ట అతిథిగా ఏఎన్‌యూ మాజీ వీసీ ఆచార్య వి.బాలమోహన్ దాస్ హాజరుకానున్నారు. ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ సభకు అధ్యక్షత వహిస్తారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొంటారు. వ్యవస్థాపక దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రతిష్టాత్మకంగా వ్యవస్థాపక దినోత్సవం నిర్వహిస్తున్నామని వీసీ రాజశేఖర్, వ్యవస్థాపక దినోత్సవ కన్వీనర్ ఆచార్య కె.మధుబాబు తెలిపారు.

జాతీయ లోక్‌అదాలత్‌కు విశేష స్పందన

256 కేసులు పరిష్కారం

నరసరావుపేటటౌన్: జాతీయ లోక్ అదాలత్‌లో 256 కేసులు పరిష్కారం కాగా కక్షిదారులకు రూ.1,26,69,000 పరిహారం కింద లభించిందని అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.మధుస్వామి శనివారం తెలిపారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 13వ అదనపు జిల్లా ఇన్‌చార్జి న్యాయమూర్తి పి.వి.ఎస్.సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తులు మూడు బెంచ్‌లుగా విడిపోయి జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. అదాలత్‌లో క్రిమినల్ 100, ఎస్టీసీ 133, చెల్లని చెక్కు కేసు 1, మోటారు వాహన ప్రమాద కేసులు 9, సివిల్ అప్పీల్ 1, ఓఎస్ టైటిల్ 1, మనోవర్తి 1, డీవీసీ 1, ఈపీలు 3, ఓఎస్ 1 పరిష్కారమైన కేసుల్లో ఉన్నాయి. కార్యక్రమంలో న్యాయమూర్తి ఆర్.ఆశీర్వాదం పాల్, లోక్‌అదాలత్ సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.



లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి మధుస్వామి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ స్కాలర్స్ ITI గుంటూరు కాలేజి ప్రారంభించి 30 సం॥ & భారత ITI పొన్నూరు కాలేజి ప్రారంభించి 35 సం॥ సందర్భంగా ఫీజులో 20-50% రాయితీతో సీట్లు ఇవ్వబడును. 9440751721

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

■ డైరెక్ట్ 10th, ఒకే సంవత్సరంలో ఇంటర్ APOSS ద్వారా గవర్నమెంట్ అప్రూవడ్ యూనివర్శిటీస్ (ఏపీ డిగ్రీ / PG, B.Ed / LLB / B.Tech / P.hd etc). పాస్ గ్యారెంటీ గైడెన్స్. 97042 77776

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discontinued) Exams in September/October ✆ : 73383 76874

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024 అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI లకు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

PARAMEDICAL

■ ప్రభుత్వ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు DMLT, Ophthalmic, Radiographic, Medical Imaging, Anesthesia, Cardiology, OT Technician, Dialysis, Optometry, ECG, Cathlab, Health Assistant, విద్యార్హత : ఇంటర్ ఎనీ గ్రూప్ స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజి ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55686, 98408 24225

■ MPHA కోర్సు/Sanitary ఇన్‌స్పెక్టర్ / సూపర్‌వైజర్ / Health అసిస్టెంట్స్ ఉద్యోగాలకు పనికివచ్చు కోర్సు. అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్ర॥ తమ్మినేని ఇనిస్టిట్యూట్. ✆ 98482 42880.

REAL ESTATE

■ గుంటూరు చుట్టుప్రక్కల గోరంట్ల, లాం, నల్లపాడు JKC రోడ్డు, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు, ఖాజా, కొప్పురావూరు, మంగళగిరి, తాడికొండ, రాజధాని లోని అన్నివెంచర్ ప్లాట్లు కొనబడును. 9399955545

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ నామ్స్ ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో రెడీ & బెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య మరియు అన్నివెంచర్‌ప్లాట్లుఅమ్మదలచిన. 9948779955

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No:09/2017/G ఓపెన్ ప్లాట్స్ కలవు. సెంట్ 2లక్షలు మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్ & సులభ వాయిదా పద్ధతి కలదు. 8827894789

■ రామచంద్ర కన్స్ట్రక్షన్స్ & మానేపల్లి శివ బ్యాటరర్స్॥ ఇళ్ళ స్థలాలు, అపార్ట్‌మెంట్స్ కొనదలచిన, అమ్మదలచిన సంప్ర॥ అన్ని శుభకార్యాలకు శాకాహార రుచిగల వంటకాలు.శివ. 9885681778

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అగతవరప్పాడు, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, ఖాజా, మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

FLAT FOR SALE

■ తెనాలి సిటీ సుల్తానాబాద్ సెంటర్ నుండి మెయిన్‌రోడ్ 2వలైన్, సాయిమిత్ర రెసిడెన్సీ నందు 3BHK, 1500Sft, 1st ఫ్లోర్ W/F ఫ్లాట్ అమ్మబడును 7386819621, 9866671346

■ గుంటూరు కృష్ణనగర్, 3వలైను, మె॥రోడ్డుకు దగ్గరలో చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్ వద్ద బ్రహ్మాస్ అపార్ట్‌మెంట్‌లో (ఫ్లోర్‌కు ఒక ఫ్లాట్ మాత్రమే) ఫ్లాట్ నెం.501,3BHK, 2000Sft ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మకము 9966554469

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft) Westఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్. అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ Ready to Occupation full finished 2BHK Flat's Green Park apartment, Nallapadu, 1230Sq.ft All are East Facing RERA, SNI Approved. 9292456799

■ Ch.PET-NRT మధ్యలో 10 Km హైవే అనుకొని అప్రూవ్ లేఅవుట్ నందు 216 చ॥గ॥లో G+1లో 2BHK & 3 షాప్స్ 3300 చ॥అ॥ బిల్డింగ్ అమ్మబడును. 80 లక్షలు, 8919891482.

■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరలో అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

■ గుంటూరు గోరంట్ల హోసన్నా మందిరం వెనుక వెస్ట్ బస్ టిక్కెట్స్ స్కూల్ ప్రక్కన గౌతమ్ హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో 1200చ.అ. 2BHK (E&W) ఫ్లాట్స్ బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. రెడీ టు ఆక్యుపై. 99894 88410

■ పద్మికనివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్ : 9848110543, 7093909070

■ గుంటూరు విద్యానగర్ 4/3 లైన్ లిగసి హైట్స్ 2530 చదరపు అడుగులు 3BHK అన్ని వసతులు గల ఫ్లాట్స్ అమ్మకము. సంప్ర : 93976 06565, 99850 00673

■ గుంటూరు రాజేంద్ర నగర్ 1వలైను గొట్టిపాటి కళ్యాణ మండపం రోడ్‌లో గల శ్రీ లక్ష్మి భీమినేని అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్‌నెం 201,E/F & N/F 1175 SFTకార్‌పార్కింగ్ అమ్మకానికికలదు 9966347789

■ కొత్తగా నిర్మించబడిన డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును. 2400 Sft, ఫస్ట్ ఫ్లోర్, కార్ పార్కింగ్ కలదు. కార్తికేయ రెసిడెన్సీ సెకండ్ లైన్, LIC కాలనీ, స్తంభాల గరువు, గుంటూరు. ఫోన్ : 73828 58479, 81064 79204

HOUSE FOR SALE

■ గుంటూరు, నగరాలు తూర్పు G+1 హౌస్ 65 లక్షలకు అమ్మబడును. మీరు ఇల్లు నివాసస్థలము మరియు గ్రూప్‌హౌస్, గుంటూరు సిటీలో కొనదలచిన, అమ్మదలచినవారు సంప్ర 7095020578

LAND FOR SALE

■ పొలం అమ్మబడును. నెల్లూరు జిల్లా, లింగసముద్రం మండలంలోని పూర్తి నీటి వసతితో రాళ్ళపాడు ప్రాజెక్ట్ వద్దగల 20 ఎకరాల పొలం అమ్మబడును. ధర. ఎకరం 6 లక్షలు ✆ 91609 61335

■ మాచర్ల పట్టణ పరిధి గుంటూరు రోడ్డు కొత్తగా విస్తర్ణ జరుగుతున్న హైవే రోడ్డుకు 3వబైపాస్ దాటిన తరువాత సర్వే నెంబర్ 239, 240, 251లో 12ఎకరాల మెట్ట భూమి అమ్మకమునకు కలదు. 9247870418, 9849634955

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కొరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యక6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 99891 57441, 97047 98098.

LEASE / SALE

■ తెనాలి-బుర్రిపాలెంరోడ్‌లో గుప్తా కాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా/విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

OLD BUILDINGS

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్లు, పగలగొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు బస్టాండ్‌కి 1KM లో lp no:35/55 వెంకట్రావుపేటలో స్థలం తర్వాత ఆర్టీసీ కాలనీ 30x40-133/గజం అమ్మబడును. దక్షిణం 30feet రోడ్, గజం రేటు:20600 మాత్రమే 8491338165

■ గుంటూరు కార్పొరేషన్ పరిధి అనుకొని బుడంపాడు రోడ్‌కి దగ్గరలో 15 ఎకరాలలో డెవలప్ వెంచర్ 165 చ.గ. ప్లాట్లు, చ.గజం రూ.8500/- మాత్రమే. 83175 28192

■ గుంటూరు to విజయవాడ to కంకిపాడు వరకు లింగమనేని రాముడు జనచైతన్య అభినందన వెంచర్‌లో మీ ప్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సం)మీ RK : 73824 22777, 94942 87778

■ చేబ్రోలు నందు అరబిన్యూల్ ప్రక్కన 177 చ॥గ॥ ఇంటి స్థలం (తూర్పు ఫేసింగ్) అమ్మకమునకు కలదు. 9490047679, 7661993739

■ తెనాలి మండలం, ఎరుకులపూడి గ్రామములో గల 11 సెంట్లు తూర్పు స్థలము మరియు 60 సెంట్లు గల ఇళ్ళ స్థలాలు అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98496 17006, 94932 01145

■ గోరంట్ల, ఇన్నర్‌రింగ్‌రోడ్డు Phase-1లో బిల్డింగ్స్ మధ్య 67x49 కొలతలు కలిగిన 337 చ.గ. కమర్షియల్ సైట్ మరియు రోడ్ ఫేసింగ్‌లో 50 చ.గ. కమర్షియల్ ప్లాట్లు 6 అమ్మకమునకు కలవు. 9866030052, 9704852952

■ తాడేపల్లి హైవేకి వాకబుల్ డిస్టెన్స్ అపార్ట్‌మెంట్స్, హౌసెస్ మధ్యలో వెంటనే ఇంటి నిర్మాణమునకు అనువైన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ రిజి॥. ఫోన్ : 83339 18062

■ ప్రభుత్వ మరియు బ్యాంక్ ఉద్యోగులకు మాత్రమే విజయవాడ బెంజిసర్కిల్ నుండి కేవలం 6 కి.మీ దూరంలో ప్రపోజ్డ్ 200 Ft ఔటర్ రింగ్‌రోడ్డును అనుకొని 12 ఎకరాల CRDA గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌసెస్, ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర: 99666 66034

TO-LET

■ గుంటూరు AT అగ్రహారం 7వలైను చివర 2BHK ఉత్తరం ఫేసింగ్ 1000 sft, 2nd ఫ్లోర్ లిఫ్ట్ కలదు. క్రిస్టియన్ ఫ్యామిలీకి మాత్రమే అద్దెకు ఇవ్వబడును 9110343877

■ కొరిటెపాడు రామన్నపేట మెయిన్‌రోడ్, లక్ష్మీపురం Exit, 3BHK ఇండిపెండెట్ హౌస్ N/F కార్‌పార్కింగ్, అన్నివసతులతో అద్దెకు కలదు 9848304099, 9951204099

■ సత్తెనపల్లి, BSNL ఆఫీసు ఎదురుగా ఆఫీసులకు క్లినిక్స్‌కు,కిరాణా,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లకు అనువైనగ్రౌండ్‌ఫ్లోర్, 1వ, 2వ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును 9246480320

■ 1) 900 Sft గ్రౌండ్ ఫ్లోర్ వ్యాపార అవసరాలకు (గోడౌన్, ఆఫీసు హోల్‌సేల్ మెడికల్) 2) 2B/R పోర్షన్ 1st ఫ్లోర్ రెసిడెన్షియల్ కోసం బైలుపేట 1/8 పరమహంస విహార్, GNT. సంప్ర: 9440477688.

SERVICES

BUSINESS OFFER

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059333520.

■ Old Mumbai ICE Cream (Pure Natural ICE Cream) Franchisee invited - AP, 9 Stores in Hyderabad. Pl Call: 9160219191

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్॥ 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహర మహల్ ఎదురుగా, LVR క్లబ్‌ప్రక్కన,గుంటూరు 9866222717, 9848183887

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థల లో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర : ✆ 945 945 3338

HOMECARE SERVICE

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) 24 గం॥లు వృద్ధులను, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి పనిమనుషులను మీ ఇంటికి పంపగలము ✆ 95420 855 88, 95423 05588

HEALTH CARE

■ మొలలు, దీర్ఘకాల తలనొప్పి, కిడ్నీస్టోన్స్, శీఘ్రస్కలనం సెక్స్‌బలహీనత, క్యాన్సర్ (పాలియేటివ్) స్త్రీల ఋతు సమస్యలు - అన్ని దీర్ఘకాల వ్యాధులకు హోమియో మందులుకొరియర్‌ద్వారా పంపబడును 8790412282

ఆయుర్వేదం

■ ఉబ్బసం,ఆయాసం నడుమునొప్పి,భోజనం చేసిన ఆయాసానికి, మూత్రపిండాలు పనిచేయక రక్తంలో క్రియాటిన్ శాతం తగ్గడానికి మోకాళ్ళ నొప్పులకు, షుగర్‌కు మూలిక వైద్యం. Cont: 9441289049

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ కాపు, 28సం॥, డిగ్రీ, కోటి ఆస్తి, ప్రభుత్వ ఉద్యోగ అర్హతతో ఉన్న ఏబాదరబందీలేని వరునికి చదువుకున్న అందమైన మల కట్టు ప్రవక్తిలేని వధువు కావలెను 9441275534, 9949054914

NURSERY

■ బిల్డర్స్ గార్డెన్ వర్క్స్ చేయబడును. గార్డెన్లకు కావలసిన ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, కోకోపిట్స్, కంపోస్ట్, పాటింగ్, Soil, ప్లాస్టిక్ డ్రమ్స్ ఆర్డర్‌పై సప్లై చేయబడును. గ్రీన్ బజార్ నర్సరీ & గార్డెన్స్. ఫోన్: 70958 01212

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ 5సం॥ గ్యారంటీ An ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ ప్రముఖ ఫ్యామ్ ల్యాండ్ కంపెనీలో వర్క్ చేయుటకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + మంచి కమీషన్ 9550080483

■ తెనాలి, చెంచుపేట B & J కన్సల్టెన్సీ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, ఆఫీస్ అసిస్టెంట్ స్త్రీ/పురుషులు కావలెను. 8948209726

■ గుంటూరు లాలాపేటలోని మగ వారి టైలర్స్‌షాపులో ఖాజాలు,గుండీలు వర్క్ చేయుటకు మరియు లేడీస్ టైలరింగ్ వర్క్ చేయుటకు టైలర్స్ కావలెను 9110876415

■ గుంటూరు టౌన్‌లో 30సం॥పైన గల లేడీస్ అసిస్టెంట్ హోమియో క్లినిక్ నందు అసి స్టెంట్‌గా వర్క్ చేయుటకు కావలెను. జీతం: చదువు అనుభవంను బట్టి15K-18K (ట్యాంపుతో) టైం:ఉ॥9-1 & 4-9PM & P/T 4PM-9PM- 10K 9440440974

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు ట్యాలీ వచ్చి 5సం॥రాల అనుభవం కలిగిన, కష్టపడి పనిచేసే ఇంట్రస్టు గల ఎంప్లాయి కావలెను. శాలరీ 12000-15000 9493241199, 8801055549

■ Wanted Female HR With Computer knowledge & male nursing staff, Cashiers 2-3y Exp. in Hospital Management 9030213662, 6302848852

■ Iron Hardware Shopలో పనిచేయుటకు 25-35 సం॥వయస్సుగల స్త్రీ కావలెను. టైమింగ్స్: 9AM-7PM, జీ.వారానికి-2000.సంప్ర॥ ఆటోనగర్ లారీ స్టాండ్,గుంటూరు 9885078651, 9949788388

■ గుంటూరు లక్ష్మీపురంలోని ప్రముఖ హాస్టల్ నందు పనిచేయుటకు అనుభవం గల వంట మష్టార్ (స్త్రీ/పు) కావలెను. మంచిజీతం. సంప్ర॥ 9505181440

■ ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డాక్టర్స్ BSc, GNM, ANM నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ హౌస్ కీపింగ్,PROలు,సెక్యూరిటీగార్డ్స్‌కావలెను.Opp.St.Ann's Women's College, Gorantla 8014384834

■ గుంటూరు RTC బస్టాండ్ దగ్గరలోని షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు ఆఫీస్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. మంచిజీతం సంప్ర॥ 9160241177

■ తిరుపతి బస్టాండ్‌లోని సులభ కాంప్లెక్స్ (బాత్‌రూమ్స్) క్లీనింగ్ కొరకు సిబ్బంది కావలెను. జీతం: 13,000/- భోజనం, వసతి కల్పించబడును. 86880 70958

■ సిటీ జంబో జిరాక్స్ 9/1 అరండల్‌పేట గుంటూరులో పనిచేయుటకు 10th/ఇంటర్ చదివిన యువతి యువకులు కం॥ఆపరేటర్స్ (Male) గుంటూరు లోకల్స్ మాత్రమే. 9441065559

■ డ్రైవర్స్ కావలెను. శ్యామలానగర్‌లోని ప్రముఖ డాక్టర్ గారి ఇంటివద్ద పనిచేయుటకు కావలెను. (వివాహితులు, గుంటూరు వాస్తవ్యులకు ప్రాధాన్యత) ఆసక్తి గలవారు గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు సంప్రదించండి. Ph: 9398281363, 9618995544

■ గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్ నందు ANM, GNM, MPHW నర్సింగ్‌స్టాఫ్ & 10th పాస్ అయిన యువకులు కావలెను. శాలరీ, టైమింగ్స్ ఇంటర్వ్యూలో చెప్పబడును. 9963287870

■ AGM/ RM/ BM కావలెను. P.G, బిజినెస్, అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, రికవరీ, వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో 10 సం॥ అనుభవం, ఆసక్తి ఉన్నవారు తమ రెజ్యూమ్‌ను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పని చేయుటకు అభ్యర్థులు కావలెను. Work from Home అందుబాటులో ఉంది. P/T-8000/-, F/T:ఆకర్షణీయమైన జీతం. 87121 80064

■ అబాకస్, వేదిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్‌లను బోధించుటకు టీచర్స్ కావలెను. జీతం:10,000 నుండి 20,000. Stryl Acadamy, 11/2, Arundelpet, Guntur. సం॥ 9493437484

■ 100% బెస్ట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్, భాష్యం, రామసేతువు క్యాంపస్ వెనుక గోరంట్లలో పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్-2, మెడికల్ షాపులో, క్లీనర్స్, ఆయాలు, వంటమనిషి కావలెను. 9440870099

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేటు దగ్గర HP పెట్రోల్ బంక్ నందు పంపుబాయ్స్ గర్ల్స్, సూ॥వైజర్స్ కావలెను & రిటైల్ షాపులో పని చేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను 8555834744

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కం॥ నూతన బ్రాంచ్ నందు MS ఆఫీస్, Excel, Power Point అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ మరియు క్వాలిటీ కంట్రోల్ నందు B.Tech ఫ్రెషర్స్ అభ్యర్థులు కావలెను: సంప్ర: 9490157852

■ జ్యోతి ఇన్‌ఫ్రా కంపెనీలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని లొకేషన్స్‌లో జాబ్ చేయుటకు సివిల్ ఇంజనీర్స్(M) వెంటనే కావలెను. అర్హత: B.Tech సివిల్ ఇంజనీరింగ్, అర్హత, అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9502055553

■ టెన్త్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివిన స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, అర్థమెటిక్, రీజనింగ్, కంప్యూటర్ DCA, DTP, Tally, C, Java పైథాన్ ఫ్రీగా నేర్పి జాబ్ ఇవ్వబడును.4/1, బ్రాడీపేట, గుంటూరు. 8639024439

■ ప్రముఖ MNC కంపెనీలో ఆకర్షణీయమైన జీతంతో పనిచేయుటకు 10th-డిగ్రీ విద్యార్హత గల అభ్యర్థులు కావలెను. 8500898460, 0863-3515201

■ అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. మంచి జీతం+ ESI+PF ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9059862297, 9177744228

■ DCA, DTP, Tally, C, Java పైథాన్స్‌కు ఫ్యాకల్టీస్, ఇంగ్లీష్, హిందీ, మాథ్స్, సైన్స్, 10th వరకు ట్యూటర్స్, వీకెండ్(P/F) రిసెప్షనిస్ట్ కావలెను. 4/1, బ్రాడీపేట, గుంటూరు. 8639024439

■ తెనాలిలో గల (Amazon లాజిస్టిక్స్) నందు పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీ: 15,000/- ఆపైన సంప్ర: 7386214432, 9032816256

■ ప్రముఖ ఆర్కిటెక్చర్ (ఇంటీరియర్ డిజైన్) ఆఫీసు గుంటూరులో పనిచేయుటకు అసిస్టెంట్ డిజైనర్స్ (Autocad / Revit అనుభవం కలవారు) కావలెను. సంప్ర: 9885088270

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు మేనేజర్, పంప్ బాయ్స్, పంప్‌గర్ల్స్ కావలెను. P/T, F/T కలదు. Day/Night డ్యూటీ కలవు 9290408306, 8074546302

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ కంపెనీకి సేల్స్ మేనేజర్స్ M/F కావలెను. అర్హత: డిగ్రీ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ సంప్రదించండి: 9010320501

■ గుంటూరు అరండల్‌పేట 11/3 నందు వర్క్ చేయుటకు వీడియో ఎడిటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9676426212

■ Wanted Physics Teachers to Teach CBSE Inter Second year Syllabus in Online One Hour Per a Day Contact No: 99080 98073

■ మీ సేవలో పనిచేయుటకు Online Application చేయగల్గిన సమర్థులైన కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. 8686815111

■ రెడిమేడ్ షోరూమ్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ క్యాషియర్-1 (BCom), సేల్స్‌పర్సన్స్-4 కావలెను. అనుభవం బట్టి జీతంకలదు. సంప్ర॥ సాయినగర్ కాలనీ, 1వలైను గుడి దగ్గర, ఇన్నర్‌రింగ్‌రోడ్ 9493419944

■ శ్రీరామ్‌చిట్స్, గుంటూరు, మంగళగిరి,వినుకొండపేట, చేబ్రోలు,పేరేచర్ల,తెనాలి, బాపట్ల, రేపల్లె, పొన్నూరు, నగరం, చెరుకుపల్లి బ్రాంచ్ నందు వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను.Qul:any డిగ్రీ(ప్రావిజనల్ ఉండాలి)Age:30సం॥లోపు 9100042655

■ గుంటూరు, లాం ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ అర్జెంటుగా కావలెను. నైట్ డ్యూటీ కలవు. 12గం॥ డ్యూటీ. మంచిజీతం 9676107661

■ గుంటూరు ITC దగ్గరలోని టిఫిన్ సెంటర్ నందు గ్రెండింగ్ తెలిసి, స్పీడుగా పార్సిల్స్ కట్టగల చదువుకున్న స్టాఫ్ బాయ్స్ కావలెను. టైమింగ్స్: 4.30pm-11pm. 9160009206

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతారెజెన్సీ నందు పని చేయుటకు హౌస్ కీపింగ్ ఇంచార్జి, హౌస్ కీపింగ్ బాయ్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, సౌత్ ఇండియన్ మాస్టర్స్, టిఫిన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, ఇండియన్ & చైనీస్ ఆల్ రౌండర్ మాస్టర్స్, క్లీనింగ్ బాయ్స్, బ్యాంకెట్ వెయిటర్స్, రెస్టారెంట్ & రూమ్ సర్వీస్ వెయిటర్స్, వెంటనే కావలెను. సంప్ర॥ హోటల్ గీతా రీజెన్సీ, 4/1, అరండల్‌పేట, గుంటూరు. 98663 19730

■ ప్రముఖ కంపెనీ నందు డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను.రియల్‌ఎస్టేట్‌కంపెనీకాదు. జీ.25000ఆపైన అరండల్‌పేట 6/2 గుంటూరు 7386866833

■ ఉచిత రెండు నెలల హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు. ఫ్రీ యూనిఫామ్,షూస్,బుక్స్,కంప్యూటర్ కోర్సులు ఫ్రీ వసతి,భోజనం ప్రముఖ స్టార్ హోటల్స్‌లో ఉద్యోగాలు ఒకసం॥తరువాత విదేశాలలో ప్లేస్‌మెంట్ అ: 10th వ:18-30సం॥ 9908739858, 8919170674

■ వెంకట కృష్ణాపురం, ఉప్పలపాడు, తక్కెళ్ళపాడు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు 45సం॥లోపు, ఆకర్షణీయమైన జీతం, 12గం॥ డ్యూటీ. 6302252056

■ కృష్ణసాయి ఖాతీ కాలేజ్ నందు పనిచేయుటకు హెల్పర్లు స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం Cont: అశోక్‌నగర్ 4/1, గుంటూరు. నాయర్ హోటల్ సెంటర్. 9885513844, 9652161223

■ Required Office Staff Female Manager Qul: M.B.A. (Any Streem) PRO's - 2 Numbers Male & Female, Qul: Any Degree, Sal: Negotiable. Cont: 9381660878, 9640236379

■ Wanted Computer Operator గుంటూరు సిటీ, జిన్నాటవర్ సెంటర్ లాయరు ఆఫీసు నందు కంప్యూటర్ పై ఇంగ్లీషు టైపు చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98482 34919

■ మార్టూరు బాపట్ల జిల్లా శ్రీశారదానికేతన్ పబ్లిక్ స్కూల్ CBSE నందు అనుభవం కలిగిన M.A. B.Ed ఇంగ్లీష్ 1 M.Sc. B.Sc, B.Ed, Maths-2, B.A B.Ed తెలుగు1 టీచర్స్, హాస్టల్ వార్డెన్ (మగ) (ఆడ) (2) నర్స్ 1 సెక్యూరిటీస్ 2 సైకాలజిస్ట్ 1 అర్జంట్‌గా కావలెను. సంప్ర॥ ✆ 85001 44199

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ: 15-18వేలు. ✆ 8247500792, 8247500683.

■ Wanted Collection Executives For Reputed Banks Loans Collection for Vizag, Vijayanagaram, Rajahmundry, Kakinada, Eluru, Bheemavaram, Amalapuram, Guntur Locations. Ph : 93814 11091

■ Wanted Team Leaders and Collection Executives in Guntur District. DRA certified preferred. Salary and Incentives. Further Details Cont: 99499 72701, 90525 24750.

■ బెడ్ పేషెంట్స్, ఆయాలు, నర్సులు, ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కావలెను. Sal: 14-20K వసతి + భోజనం, విజయవాడ ✆ 91608 35559, 78158 35561

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్; విజయవాడ కొరకు అకౌంటెంట్స్, అడ్మిన్స్, మేనేజర్స్ స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122

■ రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్; విజయవాడ కొరకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, మార్కెటింగ్ టీం, అడ్మిన్స్, మేనేజర్లు, అకౌంటెంట్లు, టీమ్ లీడర్లు, సూపర్‌వైజర్లు, 10th ఆపైన చదివిన 25-50 సం॥రాలు కలిగిన స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122

■ డ్వాక్రా మహిళలు, రిటైర్స్, నిరుద్యోగులు పెట్టుబడితో ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ చేసి ఇవ్వండి లేక్లి పేమెంట్, నష్టిడి లోన్స్. Ph: 9491993545

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్సును చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీతం 18K, హైదరాబాద్ ఫోన్:9840258899, విజయవాడ:9640648899

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం+వసతి, జీతం 15-16వేలు, ఫోన్ : 9618802390, 9912611122

■ TANMAYEE ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ, ఆడ, మగ డైపర్ వర్కర్లు, వంట మనిషి కావలెను. వయసు 20 నుండి 50 సం॥ Ph: 9652423559, 7093911010, 9573000987

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+బో॥ఫ్రీ. ఫోన్: 9390843765

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్ : 8019117833

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032.
కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్‌రోడ్, గోరంట్ల, గుంటూరు-522034

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోనిసెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

కంపెనీల చట్టం, 2013 క్రింద నమోదైన కంపెనీ అయిన మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడుతూ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనం అయినది మరియు NCLT BENCH-II, చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందినది) మరియు ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకునేందుకు అనుమతి పొందినది (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది : 30.11.2022) మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేసేందుకు ఆర్‌బిఐ వద్ద కూడా నమోదైనది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉన్నది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణ సహాయాన్ని వినియోగించుకున్నప్పటికీ, రుణగ్రహీతలు/ గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాల తిరిగి చెల్లింపులో పలు మార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి, దాని వలన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుని SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీల నాడు డిమాండ్ నోటీసులు జారీ చేసి, నోటీసులు అందిన తేదీ నుండి అరవై రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైనవాటితోపాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ గ్యారంటార్లు/ తనఖా పెట్టిన వ్యక్తులను కోరారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / గ్యారంటార్(లు) పేరు	NPA తేది	డిమాండ్ నోటీసు తేదీ
	లోన్ అగ్రిమెంట్ నం. GUNBRTF2104240009	రుణ మొత్తం	బకాయి మొత్తం
1.	1. వెంకటేశ్వర్లు పునాటి తండ్రి వీరయ్య పునాటి, డి.నం.4-37, కొత్తపాలెం గ్రామం, PVC సేవాసమితి ప్రక్కన, ప్రకాశ్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. 2. నాగరత్నం పునాటి భర్త వెంకటేశ్వర్లు, డి.నం.4-37, కొత్తపాలెం గ్రామం, PVC సేవాసమితి ప్రక్కన, ప్రకాశ్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. 3. పద్మావతి మన్నవ భర్త శివమాణిక్యాలరావు, డి.నం.12-19-2/3, ప్రకాశ్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. 4. పునాటి వీరేంద్ర చౌదరి తండ్రి వెంకటేశ్వర్లు, డి.నం.12-19-2/2, ఐసీఐసీఐ బ్యాంక్ ఆఫీస్ ఎదురుగా, ప్రకాశ్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. 5. గోపవరపు రోశయ్య తండ్రి సీతారామయ్య, డి.నం.1-7-3, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601.	08 ఫిబ్రవరి, 2023 రూ. 50,00,000/-	21-08-2023 21.08.2023 నాటికి రూ. 69,01,194/- (అరవై తొమ్మిది లక్షల ఒక వేయి నూట తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)

ఆస్తి షెడ్యూలు

శ్రీ పునాటి వీరేంద్ర చౌదరి మరియు మన్నవ పద్మావతి యొక్క స్థిరాస్తి షెడ్యూలు

ఐటమ్ నం.1 : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-జిల్లా, పెదకాకాని గ్రామపంచాయతీ ఏరియా, పెదకాకాని గ్రామం, డోర్ నం.930/A విస్తీర్ణం ఎ.2.49 సెంట్లు మరియు డి.నం.930/B1 విస్తీర్ణం ఎ.3.74 సెంట్లు, మొత్తం ఎ.11.23 సెంట్లు, అందులో డోర్ నం.7-160 దగ్గర ప్లాట్ నం.66A గల 344 చదరపు గజాలు లేదా 287.67 చ.మీటర్ల ఖాళీ స్థలం. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.67లోని సైట్-72 అ.లు, **దక్షిణం:** 33 అ.ల వెడల్పు రోడ్డు-48 అ.లు, **పశ్చిమం:** ప్లాట్ నం.65లోని సైట్-72 అ.లు, **ఉత్తరం:** నాగేంద్ర శివరామకృష్ణయ్య యొక్క భూమి- 43 అ.లు, పైన తెలిపిన దానిలో ప్లాట్ నం.66A గల 344 చ.గజాలు లేదా 287.67 చ.మీటర్ల ఖాళీ స్థలం మాత్రమే. **(ఈ ఆస్తి శ్రీ పునాటి వీరేంద్ర చౌదరికి చెంది వుండి SRO నరసరావుపేటలోని డాక్యుమెంట్ నం.5939/2016కు అనుబంధంగా ఉంది).**

ఐటమ్ నం.2 : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-జిల్లా, పెదకాకాని గ్రామపంచాయతీ ఏరియా, పెదకాకాని గ్రామం, డోర్ నం.930/A విస్తీర్ణం ఎ.2.49 సెంట్లు మరియు డి.నం.930/B1 విస్తీర్ణం ఎ.8.74 సెంట్లు, మొత్తం ఎ.11.23 సెంట్లు, అందులో డోర్ నం.7-160 దగ్గర ప్లాట్ నం.47A గల 330 చదరపు గజాలు లేదా 275.68 చ.మీటర్ల ఖాళీ స్థలం. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.47లోని సైట్-69 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నం.33 లోని సైట్-43 అ.లు, **పశ్చిమం:** ప్లాట్ నం.48లోని సైట్-69 అ.లు, **ఉత్తరం:** 33 అ.ల వెడల్పు రోడ్డు-43 అ.లు, పైన తెలిపిన దానిలో ప్లాట్ నం.47A గల 330 చ.గజాలు లేదా 275.68 చ.మీటర్ల ఖాళీ స్థలం మాత్రమే. **(ఈ ఆస్తి శ్రీమతి మన్నవ పద్మావతికి చెంది వుండి SRO నరసరావుపేటలోని డాక్యుమెంట్ నం.7640/2016కు అనుబంధంగా ఉంది).**

క్ర. సం.	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / గ్యారంటార్(లు) పేరు	NPA తేది	డిమాండ్ నోటీసు తేదీ
	లోన్ అగ్రిమెంట్ నం. PIDUUTF2112300002	రుణ మొత్తం	బకాయి మొత్తం
2.	1. వెంకట్రావమ్మ నల్లపాటి భర్త హనుమంతరావు నల్లపాటి, డి.నం.5-4, మెయిన్ రోడ్డు, వేల్పూరు, అచ్చంపేట, గుంటూరు జిల్లా-522410. 2. హనుమంతరావు నల్లపాటి తండ్రి వెంకట నర్సయ్య, డి.నం.5-4, వేల్పూరు, అచ్చంపేట మండలం, గుంటూరు జిల్లా-522410. 3. శివ నాగేశ్వరరావు చల్లా తండ్రి ఆదినారాయణ, డి.నం.9-160, వేల్పూరు, అచ్చంపేట మండలం, గుంటూరు జిల్లా-522410. 4. నల్లపాటి వెంకట్ రావు తండ్రి హనుమంతరావు, డి.నం.5-4, అచ్చంపేట (పోస్ట్ మరియు మండలం), మెయిన్ రోడ్డు, వేల్పూరు, గుంటూరు జిల్లా-522410.	10 మార్చి, 2023 రూ. 25,00,000 /-	21-08-2023 21.08.2023 నాటికి రూ. 21,22,355/- (ఇరవై ఒక లక్షల ఇరవై రెండు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)

ఆస్తి షెడ్యూలు

వెంకట్రావమ్మ నల్లపాటి యొక్క స్థిరాస్తి షెడ్యూలు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్-జిల్లా, అచ్చంపేట మండలం, వేల్పూరు గ్రామపంచాయతీ ఏరియా, వేల్పూరు గ్రామం, డి.నం.326/2, డోర్ నం.8-90 మరియు అసెస్‌మెంట్ నం.1520 గల దానిలో నిర్మించిన RCC రూఫ్ నివాస బిల్డింగ్‌తో పాటు 414 చ.గజాలు లేదా 347.76 చ.మీటర్ల ఇంటి స్థలం. **సరిహద్దులు: తూర్పు:** పొన్నెకంటి వీరయ్య గోడ (61.8 అడుగులు), తిరిగి ఉత్తరం: నల్లపాటి హనుమయ్య సైట్ (11.6 అడుగులు), తిరిగి తూర్పు: 54 అడుగులు, దక్షిణం: బజారు-52.6 అడుగులు, పశ్చిమం: నల్లపాటి రామసీతమ్మ గోడ-62 అడుగులు, ఉత్తరం: పొన్నెకంటి సత్యనారాయణ (35 అడుగులు, తిరిగి ఉత్తరం: పొన్నెకంటి సత్యనారాయణ (9 అడుగులు), పైన తెలిపిన దానిలో డోర్ నం.8-90 మరియు అసెస్‌మెంట్ నం.1520 గల దానిలో నిర్మించిన RCC రూఫ్ నివాస బిల్డింగ్‌తో పాటు 414 చ.గజాలు లేదా 347.76 చ.మీటర్ల ఇంటి స్థలం మాత్రమే. **(ఈ ఆస్తి SRO క్రోసూరులోని డాక్యుమెంట్ నం.732/2019 కి అనుబంధంగా ఉంది).**

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు/ లేదా వారి గ్యారంటార్లను (వర్తించు విధంగా) ఈ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టిన వ్యక్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తులపైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ రుణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

తేది: 09-09-2023,
ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032
కార్యాలయ చిరునామా: జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

కంపెనీల చట్టం, 2013 క్రింద నమోదైన కంపెనీ అయిన మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడుతూ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనం అయినది మరియు NCLT BENCH-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందినది) మరియు ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకునేందుకు అనుమతి పొందినది (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022) మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేసేందుకు ఆర్‌బిఐ వద్ద కూడా నమోదైనది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉన్నది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణ సహాయాన్ని వినియోగించుకున్నప్పటికీ, రుణగ్రహీతలు/ గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాల తిరిగి చెల్లింపులో పలు మార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి, దాని వలన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుని SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీల నాడు డిమాండ్ నోటీసులు జారీ చేసి, నోటీసులు అందిన తేదీ నుండి అరవై రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైనవాటితోపాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ గ్యారంటార్లు/ తనఖా పెట్టిన వ్యక్తులను కోరారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / గ్యారంటార్(ల) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
	లోన్ అగ్రిమెంట్ నం.PONNRTF2206070005	రుణ మొత్తం	బకాయి మొత్తం
1.	1) శివనాగ నాంచారమ్మ అల భర్త వెంకటేశ్వర్లు అల, డి.నం.8-10, యాదవులపాలెం, కనగల గ్రామం, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా. 2) క్రాంతి అల తండ్రి వెంకటేశ్వర్లు ఎ., డి.నం.8-10, కనగల గ్రామం, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా. 3) రామకోటేశ్వర రావు అరుధ్యుల తండ్రి చలపతిరావు ఎ., డి.నం.1-1, మదీనపాడు (పి.ఓ.), దాచేపల్లి మండలం, మదీనపాడు, గుంటూరు జిల్లా-522414 4) అల వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య ఎ., డి.నం.8-10, కనగల గ్రామం, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా.- 522259	10 మార్చి 2023 రూ. 35,00,000/-	21-08-2023 21-08-2023 నాటికి రూ.61,26,726/- (అరవై ఒక్క లక్షల ఇరవైఆరు వేల ఏడువందల ఇరవైఆరు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు:- శివనాగ నాంచారమ్మ అల స్థిరాస్తి షెడ్యూలు: బాపట్ల జిల్లా (ఇంతకుముందు గుంటూరు జిల్లా), బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, భట్టిప్రోలు ఉపజిల్లా, చెరుకుపల్లి మండలం, కనగల గ్రామపంచాయతీ ఏరియా, కనగల గ్రామం, సర్వే నం.414/2, ఎ.4.25 సెంట్ల మొత్తంలో 495.83 చ.గజాలు లేదా 414.55 చ.మీటర్ల విస్తీర్ణం గల ఇంటి సైట్ మరియు అందులో నిర్మించబడిన ఆర్సీసి రూఫ్ బిల్డింగ్ డోర్ నం.1-03 కలిగిఉంది. **సరిహద్దులు: తూర్పు:** అల రాధాకృష్ణ యాదవ్ ఆస్తి - 85 అ.కు అనుకుని 5 గజాల వెడల్పు గల దోవ, **దక్షిణం:** అల వెంకటేశ్వర్లు సైట్ మరియు 5 గజాల వెడల్పు గల ఉమ్మడి వీధి - 52 అడుగులు, **పశ్చిమం:** అల వెంకటేశ్వర్లు ఆస్తి - 85 అడుగులు, **ఉత్తరం:** హైవే రోడ్డు మార్జిన్ - 53 అడుగులు. పైన తెలిపిన విస్తీర్ణంలో 495.83 చ.గజాలు లేదా 414.55 చ.మీటర్ల విస్తీర్ణం గల ఇంటి సైట్ మరియు అందులో నిర్మించబడిన ఆర్సీసి బిల్డింగ్ మాత్రమే ఉన్నాయి. **(ఈ ఆస్తి ఎస్సార్వో భట్టిప్రోలు వారి డాక్యుమెంట్ నం. 69/2019 కి అనుగుణంగా ఉంది)**

క్ర. సం.	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / గ్యారంటార్(ల) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
	లోన్ అగ్రిమెంట్ నం.VNKN3TF2104270003	రుణ మొత్తం	బకాయి మొత్తం
2.	1) ముత్తినేని సత్యనారాయణ తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు, డి.నం.4-5-29/29, 1/5, విద్యానగర్, అంజనేయ దేవాలయం దగ్గర, గుంటూరు జిల్లా - 522007 2) శివ జడ్డా తండ్రి వెంకటేశ్వర్లు, డి.నం.1-153ఎ, జనవోలు, మర్తుజాపురం, గుంటూరు జిల్లా - 522659 3) వెంకటరమణ ముత్తినేని భర్త పెద్ద వెంకటేశ్వర్లు, డి.నం.1-126ఎ, జనవోలు, నూజెండ్ల గుంటూరు జిల్లా - 522660	10 మార్చి 2023 రూ. 25,00,000/-	21-08-2023 21-08-2023 నాటికి రూ.34,62,534/- (ముప్పైనాలుగు లక్షల అరవైరెండు వేల ఐదువందల ముప్పైనాలుగు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు:- ముత్తినేని సత్యనారాయణ మరియు వెంకటరమణ ముత్తినేని స్థిరాస్తి షెడ్యూలు:

ఐటమ్ నం. 1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉపజిల్లా, వినుకొండ మండలం, విట్టంరాజు పల్లి, బ్రాహ్మణపల్లి శివారు, బ్రాహ్మణపల్లి గ్రామం, ఎ.8.15 సెంట్ల మొత్తంలో డి.నం. 162/1లోని ఎ.4.65 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ1లోని ఎ.1.09 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ2లోని ఎ.1.18 సెంట్ల విస్తీర్ణం, డి.నం.163/2ఎ3లోని ఎ.1.06 సెంట్ల విస్తీర్ణం, డి.నం.163/2-2ఎలోని ఎ.0.10 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నం. 163/2-2బిలోని ఎ.0.11 సెంట్ల విస్తీర్ణం, మొత్తం ఎ.3.54 సెంట్ల విస్తీర్ణం, అందులో ఎ.3.30 సెంట్ల విస్తీర్ణం మరియు ఇతర భూమి మొత్తం ఎ.7.95 సెంట్ల విస్తీర్ణం "తిరుమల నగర్" పేరుతో ప్లాట్లుగా విభజించబడింది, అందులో 520 చ.గజాలు లేదా 434.72 చ.మీటర్ల ఖాళీ సైట్ ప్లాట్ నం.6 **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.5లోని సైట్ - 72 అ, **దక్షిణం:** యేయదాల బసవయ్య ఇతరుల భూమి - 65 అ, **పశ్చిమం:** 30 అ. వెడల్పు రోడ్డు - 72 అ, **ఉత్తరం:** ప్లాట్ నం.7లోని సైట్ - 65 అ., పైన తెలిపిన విస్తీర్ణంలో 520 చ.గజాలు లేదా 434.72 చ.మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ సైట్ ప్లాట్ నం.6 మాత్రమే ఉంది. **(ఈ ఆస్తి శ్రీ ముత్తినేని సత్యనారాయణకు చెంది ఉండి ఎస్సార్వో నరసరావుపేట వారి డాక్యుమెంట్ నం.8302/2018కి అనుగుణంగా ఉంది)**

ఐటమ్ నం. 2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉపజిల్లా, వినుకొండ మండలం, విట్టంరాజు పల్లి, బ్రాహ్మణపల్లి శివారు, బ్రాహ్మణపల్లి గ్రామం, ఎ.8.15 సెంట్ల మొత్తంలో డి.నం. 162/1లోని ఎ.4.65 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ1లోని ఎ.1.09 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ2లోని ఎ.1.18 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ3లోని ఎ.1.06 సెంట్ల విస్తీర్ణం, డి.నం.163/2-2ఎలోని ఎ.0.10 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నం. 163/2-2బిలోని ఎ.0.11 సెంట్ల విస్తీర్ణం, మొత్తం ఎ.3.54 సెంట్ల విస్తీర్ణం, అందులో ఎ.3.30 సెంట్ల విస్తీర్ణం మరియు ఇతర భూమి మొత్తం ఎ.7.95 సెంట్ల విస్తీర్ణం "తిరుమల నగర్" పేరుతో ప్లాట్లుగా విభజించబడింది, అందులో 534.44 చ.గజాలు లేదా 446.8 చ.మీటర్ల ఖాళీ సైట్ ప్లాట్ నం.25 **సరిహద్దులు: తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు - 74 అ, **దక్షిణం:** పొందుగుల వెంకటరమణారెడ్డి మొ.గువారి భూమి - 65 అ, **పశ్చిమం:** ప్లాట్ నం.26లోని సైట్ - 74 అ, **ఉత్తరం:** ముత్తినేని వెంకటరమణకు చెందిన ప్లాట్ నం.24లోని సైట్ - 65 అ. పైన తెలిపిన విస్తీర్ణంలో 534.44 చ.గజాలు లేదా 446.8 చ.మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ సైట్ ప్లాట్ నం.25 మాత్రమే ఉంది. **(ఈ ఆస్తి శ్రీ ముత్తినేని సత్యనారాయణకు చెంది ఉండి ఎస్సార్వో నరసరావుపేట వారి డాక్యుమెంట్ నం.8301/2018కి అనుగుణంగా ఉంది)**

ఐటమ్ నం. 3: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉపజిల్లా, వినుకొండ మండలం, విట్టంరాజు పల్లి, బ్రాహ్మణపల్లి శివారు, బ్రాహ్మణపల్లి గ్రామం, ఎ.8.15 సెంట్ల మొత్తంలో డి.నం. 162/1లోని ఎ.4.65 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ1లోని ఎ.1.09 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ2లోని ఎ.1.18 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 163/2ఎ3లోని ఎ.1.06 సెంట్ల విస్తీర్ణం, డి.నం.163/2-2ఎలోని ఎ.0.10 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నం. 163/2-2బిలోని ఎ.0.11 సెంట్ల విస్తీర్ణం, మొత్తం ఎ.3.54 సెంట్ల విస్తీర్ణం, అందులో ఎ.3.30 సెంట్ల విస్తీర్ణం మరియు ఇతర భూమి మొత్తం ఎ.7.95 సెంట్ల విస్తీర్ణం "తిరుమల నగర్" పేరుతో ప్లాట్లుగా విభజించబడింది, అందులో 483.89 చ.గజాలు లేదా 404.580 చ.మీటర్ల ఖాళీ సైట్ ప్లాట్ నం.24 **సరిహద్దులు: తూర్పు:** 30 అ. వెడల్పు బజారు - 67.0 అ, **దక్షిణం:** ముత్తినేని వెంకటరమణ ప్లాట్ నం.27లోని సైట్ - 67.0 అ, **పశ్చిమం:** 30 అ. వెడల్పు బజారు - 65.0 అ, **ఉత్తరం:** రేమల వాణికి చెందిన ప్లాట్ నం.25లోని సైట్ - 65.0 అ. పైన తెలిపిన విస్తీర్ణంలో 483.89 చ.గజాలు లేదా 404.580 చ.మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ సైట్ ప్లాట్ నం.24 మాత్రమే ఉంది. **(ఈ ఆస్తి శ్రీమతి వెంకటరమణ ముత్తినేనికి చెంది ఉండి ఎస్సార్వో వినుకొండ వారి డాక్యుమెంట్ నం.5496/2012కు అనుగుణంగా ఉంది)**

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు/ లేదా వారి గ్యారంటార్ల (వర్తించునపుడు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టిన వ్యక్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తులపైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ రుణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

తేది: 09.09.2023, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలి



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

అమరావతి: నిరుపేదలకు వైద్యం అందించే ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించటానికి వైద్యులు, సిబ్బంది నిరంతర కృషి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీహెచ్‌సీలో ప్రధానంగా గైనకాలజిస్టు సేవలు అవసరమని, అందుకోసం శాశ్వత ప్రాతిపదికన గైనకాలజిస్టు నియామకం జరగాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అమరావతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న భవనాలు కూడా తుది దశకు చేరుకున్నాయన్నారు. ఈనెలాఖరులోగా అన్ని పనులు పూర్తిచేసి వైద్యశాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అత్తలూరు పీహెచ్‌సీ నూతన భవనం కూడా మరో నెలరోజులలో పూర్తవుతుందని దానిని కూడా ప్రారంభానికి సిద్ధం చేస్తామన్నారు. అమరావతి సీహెచ్‌సీ, అత్తలూరు పీహెచ్‌సీలలో కాన్పుల రేటు పెరగా లని గైనకాలజీ సేవలు విస్తృతం చేయాని ఆదేశాలు ఇచ్చామన్నారు. అమరావతి సీహెచ్‌సీలో నిరుపయోగంగా ఉన్న సిబ్బంది క్వార్టర్స్ భవనాలను అత్తలూరు సీహెచ్‌సీలోని అమరావతి విభాగానికి అప్పగించాలని, ఈ క్వార్టర్స్‌లో తాగునీటి సరఫరా చేయాలని ఎంపీడీఓ ఉమాదేవి ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. తొలుత కలెక్టర్ శివశంకర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రక్తం నిల్వచేసే ఫ్రీజర్ పనిచేయకపోవటాన్ని గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగుల వార్డులోనికి వెళ్లి రోగులను పరామర్శించి, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు మాట్లాడుతూ అమరావతికి వికలాంగులకు ఉపయోగపడే విధంగా సదరం క్యాంప్‌ను, సీహెచ్‌సీలో ఎంఎల్‌సీ కేసులు ఎక్కువగా వస్తాయని కావున ఎంఎల్‌సీ విభాగం ఏర్పాటు చేసి వైద్యాధికారిని నియమించాలని కోరారు. శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో లేవనెత్తి మార్చురీ మరమ్మతులు, నూతన భవనాలను ప్రారంభానికి సిద్ధం చేయాలనే అంశాలపై వెంటనే స్పందించి ఆకస్మిక పరిశీలన చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ వెంట డీసీఎంహెచ్ రంగారావుతోపాటు ఎంపీడీఓ ఉమాదేవి, సీహెచ్‌సీ సిబ్బంది, సాంకేతిక విభాగం అధికారులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

దాచేపల్లి: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ఎస్ఎస్‌సీసీఐ జిల్లా కోఆర్డినేటర్ వినుకొండ అజయ్‌కుమార్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ, సిక్కి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సదస్సు దాచేపల్లిలో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఈ వర్గాలకు చెందిన వారు పరిశ్రమలు స్థాపించాలనే ఆలోచన ఉంటే తమను సంప్రదిస్తే అన్ని రకాల అనుమతులు వచ్చేలా సహకరిస్తామని చెప్పారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం, ఎస్సీ, ఎస్టీ హబ్, పీఎంఈజీపీ, ఏపీఐసీఐ భూములు ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. అసోసియేట్ ఫ్యాకల్టీ సభ్యులు జె.కోటేశ్వరరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని, ప్రభుత్వాల ద్వారా వచ్చే రాయితీలు పొందాలని సూచించారు. సదస్సులో జిల్లా పరిశ్రమలశాఖ ఐపీఓ కె.రాజశేఖర్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు గద్దల వేదమణి, స్థానికులు మాతంగి రాంబాబు, గద్దల వేదమణి, పత్రా రమేష్, వినుకొండ సునీల్‌కుమార్, అబ్రహం లింకన్, వట్టెపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నూతన వైఎస్సార్ పింఛన్ల పంపిణీ

28 మండలాలకు 17,571 మంజూరు



31వ వార్డులోని సచివాలయంలో లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ కౌన్సిలర్, ఉద్యోగులు


నరసరావుపేట: జిల్లాలో నూతన వైఎస్సార్ పింఛన్ల పంపిణీ జోరుగా నిర్వహిస్తున్నారు. జిల్లా లోని 28 మండలాల్లో మొదటి ఫేజ్‌కింద 6833మందికి నూతన ఫించన్లు మంజూరు కాగా, రెండో ఫేజ్ కింద 10,738మందికి మంజూరయ్యాయి. మొత్తం జిల్లాలో 17,571 మందికి మంజూరైనట్లు డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్ వెల్లడించారు. మొదటి ఫేజ్ కింద మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. ఈ మేరకు జిల్లాలో నూతన లబ్దిదార్లకు పంపిణీ చేస్తున్నామన్నారు. మంజూరైన నూతన పింఛన్లు మండలాల వారీగా పరిశీలిస్తే...అచ్చంపేట 567, అమరావతి 572, బెల్లంకొండ 299, బొల్లాపల్లి 659, చిలకలూరిపేట 476, చిలకలూరిపేట మున్సిపాల్టీ 599, దాచేపల్లి 658, దుర్గి 478, యడ్లపాడు 462, గురజాల 608, ఈపూరు 383, కారంపూడి 533, క్రోసూరు 524, మాచవరం 486, మాచర్ల 507, మాచర్ల మున్సిపాల్టీ 358, ముప్పాళ్ల 332, నాదెండ్ల 611, నకరికల్లు 595, నరసరావుపేట మున్సిపాల్టీ 631, నరసరావుపేట 847, నూజెండ్ల 442, పెదకూరపాడు 422, పిడుగురాళ్ల 591, పిడుగురాళ్ల మున్సిపాల్టీ 475, రాజుపాలెం 493, రెంటచింతల 458, రొంపిచర్ల 728, సత్తెనపల్లి 765, శావల్యాపురం 396, వెల్దుర్తి 420, వినుకొండ 506, వినుకొండ మున్సిపాల్టీ 332మందికి మంజూరయ్యాయి. పలుచోట్ల వలంటీర్లు, సచివాలయ వెల్ఫేర్ ఉద్యోగులు ఇళ్లకు వెళ్లి లబ్దిదారులకు అందజేస్తుండగా మరికొన్ని చోట్ల సచివాలయాల్లో నూతన పింఛన్ల పంపిణీని వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు ప్రారంభించి అందజేస్తున్నారు.

జీవాలకు చీడ పారుడు వ్యాధికి టీకాలు

- రేపటి నుంచి ప్రారంభం
- జిల్లా వ్యాప్తంగా 6,25,715 జీవాలు గుర్తింపు

రొంపిచర్ల: గొర్రెలు, మేకలకు సోకే భయంకరమైన వ్యాధిలో చీడ పారుడు వ్యాధి ఒకటి. ఈ వ్యాధి జీవాలకు సోకితే నష్టం వాటిల్లి యజమానులకు భారీగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి డిసెంబర్, ఏప్రిల్ మాసాల మధ్య కాలంలో జీవాలకు సోకుతుంది. మార్‌బిల్లీ వైరస్ జీవాలకు సోకి వ్యాధి వస్తుంది. వైరస్ సోకిన జీవాలు మందలో ఉన్నప్పుడు, మరో మందలో కలిసి నప్పుడు ఎక్కువ జీవాలకు వైరస్ సోకి వ్యాధి ప్రబలతుంది. ఈ వ్యాధి బారి నుంచి జీవాలను రక్షించుకునేందుకు ముందు జాగ్రత్తగా గొర్రెలు, మేకలకు చీడ పారుడు వ్యాధి (పీపీఆర్) సోకకుండా నిరోధక టీకాలను ఈ నెల 11 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు ముప్పై రోజుల పాటు అందించేందుకు పశు సంవర్ధక శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. జిల్లాలో 6,25,715 గొర్రెలు, మేకలు ఉన్నాయి. అందులో గొర్రెలు 4,69,424 ఉండగా మేకలు 1,56,291 ఉన్నాయి. జీవాలకు ఈ వ్యాధి డిసెంబర్ నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ వ్యాధి బారి నుంచి జీవాలను కాపాడుకునేందుకు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో టీకాలు వేయించుకోవాల్సి ఉంది. జీవాలన్నింటికి టీకాలు వేసేందుకు జిల్లాలో 6,27,800 డోస్‌లను సిద్ధంగా ఉంచామని జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కె.కాంతారావు తెలిపారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలు, మేకలు తీవ్రమైన జ్వరం, నీరసం, నోటిలో పుండ్లు, పెదాల వాపు, కళ్లు ఎర్రబడటం, ముక్కు నుంచి చీమిడి, దుర్వాసనతో కూడిన పారుడు, చూడి జీవాలు ఈసుకుపోవడంతో పాటు చిన్న జీవాల్లో మరణాలు ఎక్కువగా ఉంటాయని పశుసంవర్ధక శాఖ డాక్టర్ పి.రామారావు తెలిపారు. ఈ వ్యాధి నుంచి జీవాలను కాపాడుకునేందుకు యజమానులు కనీస జాగ్రత్తలను పాటించాలని తెలిపారు. మందలోని మూడు నెలలు పైబడి వయస్సు కలిగిన అన్ని జీవాలకు ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించాలన్నారు. మూడు నెలలు ఆపై వయస్సు పైబడిన జీవాలను గుర్తించి చెవిపోగులు వేయించుకోవాలన్నారు. గొర్రెలు, మేకల కొట్టాలను, దొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జబ్బు బారిన పడినట్లు జీవాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వాటిని గొర్రెలు, మేకల మంద నుండి వేరు చేయాలి. జబ్బు సోకిన జీవాలను మందకు దూరంగా ఉంచాలి. జబ్బు లక్షణాలతో నీరసంగా ఉన్న జీవాలను కొనడం గానీ, అలాంటి జీవాలను మందలో కలుపుకోవటం గానీ చేయకూడదన్నారు.

సిద్ధంగా టీకాలు..



జిల్లాలో ఉన్న జీవాలన్నింటికీ అవసరమైన టీకాలను అందుబాటులో ఉంచాం. ఇప్పటికే జిల్లాలోని అన్ని పశువైద్యశాలకు చేర్చాం. టీకాలను నిల్వ చేసేందుకు అవసరమైన రిఫ్రిజిరేటర్స్‌ను అందుబాటులో ఉంచాం. కార్యాచరణ ప్రణాళికకు అనువుగా నిర్ణీత గడువులో టీకాలు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన వైద్య బృందాలను కూడా ఏర్పాటు చేశాం. సిబ్బంది వ్యాక్సినేషన్ టైమ్‌లో అవసరమైన ఫేస్‌మాస్క్, గ్లౌజ్‌లు, హ్యాండ్ శానిటైజర్స్, సిరంజీస్, నీడిల్స్ లాంటి అన్ని పరికరాలను సిద్ధం చేశాం. గొర్రెలు, మేకల యజమానులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వ్యాక్సిన్‌ను తమ జీవాలకు వేయించుకొని ఆ వ్యాధి బారినుండి కాపాడుకోవాలి.

– డాక్టర్ ఎస్.కళావతి, పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు

క్లుప్తంగా

12న గుడివాడలో జాబ్ మేళా

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కృష్ణాజిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు ఉండి, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారు దీనికి అర్హులని సూచించారు. నెలకు కనీస వేతనం రూ.10 వేలు గరిష్టంగా రూ.35 వేల వరకు జీతం ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను స్కిల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 79819 38644, 98488 19682 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

శ్రీవారి లడ్డూప్రసాదాల విక్రయం



విజయవాడ కల్చరల్: స్థానిక పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో తిరుమల వేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదాలను శనివారం విక్రయించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలను భక్తులకు చేరువచేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా రెండో శనివారం విక్రయిస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన శ్రీవారి భక్తులు నాలుగు వేల లడ్డూలను కొనుగోలు చేశారు. దాతలు ఎస్.మోహనరావు, లక్ష్మి, జి.వి.సురేంద్రనాథ్, జి.వి.శిరీషకుమారి, ఇ.కృష్ణమూర్తి, లక్ష్మీకుమారి, వేణు, మౌనిక సహకారంతో 700 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు.

16న బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

మచిలీపట్నంటౌన్: ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన అండర్-14, అండర్-17 బాలబాలికల బాస్కెట్ బాల్ జిల్లా జట్లను ఎంపిక చేస్తామని స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి తోట అజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడులోని బీఐఎస్ సీబీఎస్ఈ స్కూల్ ఆవరణలో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.. క్రీడాకారులను సకాలంలో హాజరయ్యేలా చూడాలని వ్యాయామ ఉపాధ్యాయులు కోరారు. మరిన్ని వివరాలకు 84998 14311 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

తెలుగు సాహితీమూర్తులు తేజోదీప్తులు

ఏపీ అధికారభాషా సంఘం చైర్మన్ విజయబాబు

విజయవాడ కల్చరల్: తెలుగు సాహితీమూర్తులు తేజోదీప్తులని, వారి సాహిత్య సేవలను ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు అన్నారు. శ్రీదేవి కళానాట్య మండలి, గుమ్మడి జయరాజ్ కళాపీఠం, సాయి హృదయ నాట్యమండలి ఆధ్వర్యంలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్య హరిశ్చంద్ర జాతీయ పద్యగాన పోటీలను గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం విలాస్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం విజయబాబు మాట్లాడుతూ.. పద్యనాటకం తెలుగువారి ఆత్మ అని, దానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో కవి జాషువా వంటి సాహితీమూర్తులు అరుదుగా కనిపిస్తారని, తన జీవితంలో జరిగిన అనేక ఘటనలు ఆయనకు మహాకవిగా తీర్చిదిద్దాయని వివరించారు. బలిజేపల్లి రచించిన హరిశ్చంద్ర నాటకం తెలుగు నాటకరంగంలో విశిష్ట స్థానం దక్కించుకుందని కొనియాడారు. డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజారెడ్డి పద్యనాటక పోటీల నిర్వాహకుల కృషిని అభినందించారు. వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షుడు గుమ్మడి విజయకుమార్ మాట్లాడుతూ.. ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. కార్పొరేటర్ బాలి గోవింద్, రంపచోడవరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇట్టా విఠల్, రంగస్థల ప్రముఖులు అగురు త్రినాథ్ నాయుడు, గుమ్మడి జీవన్‌కుమార్, చింతలపూటి నాగేశ్వరరావు, మోత్రు ఆంథోని తదితరులు పాల్గొన్నారు. పద్యగాన పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 30కి పైగా జట్లు పాల్గొన్నాయి.

దసరా క్యూలైన్ పనులకు నేడు పూజా కార్యక్రమాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగే దసరా మహోత్సవాల ఏర్పాట్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆదివారం ఉదయం 10.30 గంటలకు కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుంచి క్యూలైన్ పనులను ప్రారంభించనున్నారు. క్యూలైన్ పనులకు ఆలయ చైర్మన్ రాంబాబు, ఈవో భ్రమరాంబలతో పాటు పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది హాజరవుతారు.

సూర్యలంక తీరంలో నిఘా

- పర్యాటకుల రక్షణే ధ్యేయం
- వీకెండ్స్‌లో రోజుకు 50 వేల మందికి పైగా రాక
- తీరం వెంబడి నిత్యం గస్తీ నిర్వహిస్తున్న గజ ఈతగాళ్లు
- వాచ్ టవర్ల నిర్మాణం



సూర్యలంక సముద్రతీరంలో స్నానాలు చేస్తున్న పర్యాటకులు(ఫైల్)

బాపట్లటౌన్: సూర్యలంక సముద్రతీర ప్రాంతానికి పర్యాటకులు తాకిడి రోజురోజుకు పెరుగుతోంది. పర్యాటకుల వారంతంలో అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. గతంలో సూర్యలంక సముద్ర తీరానికి కేవలం కార్తీక మాసంలో మాత్రమే పర్యాటకుల తాకిడి ఉండేంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యాటకులకు వసతులు కల్పించేందుక ప్రాధాన్యం ఇవ్వడంతో తీరం కళకళలాడుతోంది.

బీచ్‌ల గుర్తింపు ఇలా..

సూర్యలంక తీరంతో పాటు బాపట్ల జిల్లాలోని చీరాల సమీపంలోని రామాపురం, వాడరేవు, పాండురంగాపురం బీచ్‌లు సందర్శకులు తాకిడి అధికంగా ఉంది. ప్రధానంగా హైదరాబాద్ సిటీతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచి అధికంగా సందర్శకులు ఇక్కడి బీచ్‌లకు వస్తున్నారు. వైజాగ్, గోవా, చెన్నైలతో పోలిస్తే తెలంగాణ ప్రజలకు బాపట్ల, చీరాల బీచ్‌లు మరింత దగ్గరగా ఉన్నాయి. రైల్వేతో పాటు ఇతర రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

పర్యాటకుల పరిరక్షణే ధ్యేయంగా..

ఆహ్లాదం కోసం సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే సందర్శకుల భద్రకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అందుకు అనుగుణంగా నిఘా పెంచారు. ప్రతి మూడు వందల మీటర్లకు ఒక వాచ్ టవర్ చొప్పున ఏర్పాటు చేశారు. స్నానాలు ఆచరించే ప్రాంతం అంతా పోలీసుల నిఘా నేత్రంలో ఉండేలా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో వీటిని ఏర్పాటు చేశారు. వాచ్ టవర్లపై నిత్యం షిఫ్టులు వారీగా పోలీసులు విధులు నిర్వర్తిస్తున్నారు. నిత్యం పర్యాటకులకు సూచనలు, సలహాలు ఇస్తూ ప్రమాదాలకు గురికాకుండా చూస్తున్నారు.

అక్కడే ప్రాథమిక చికిత్స

తీరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకున్న తక్షణమే వైద్యసేవలు అందించారు. సముద్రంలో మునిగిన వారిని గుర్తించి తక్షణమే పోలీసులు వైద్యశాలకు తీసుకురావడం వలన ప్రాణపాయం నుంచి కాపాడుతున్నారు.

అందుబాటులో గజ ఈతగాళ్లు..

తీరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తీరప్రాంత గ్రామాల్లోని మత్స్యకార కుటుంబాలకు చెందిన పది మంది గజ ఈతగాళ్లను అధికారులు నియమించారు. వీరంతా ప్రతి వంద మీటర్లకు ఒకరు చొప్పున విధులు నిర్వర్తిస్తూ తీరంలో ఎవరైనా లోతుకు వెళ్తున్నా, గల్లంతైనా వారిని వెంటనే తీరానికి చేరుస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. గతేడాది అక్టోబర్ వీరిని నియమిస్తే.. ఇప్పటి వరకు సుమారు 22 మందికి పైగా సందర్శకులను కాపాడారు.



తీరంలో నూతనంగా ఏర్పాటుచేసిన వాచ్‌టవర్లు



సముద్రంలో గల్లంతైన పర్యాటకులను కాపాడుతున్న గజ ఈతగాళ్లు

పర్యాటకులు రక్షణార్థం తీరం వెంబడి గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. సముద్రంలో స్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు ఎవరైనా గల్లంతైతే వెంటనే వారిని రక్షిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తీరం వెంబడి ప్రత్యేకంగా మూడు వాచ్ టవర్లను ఏర్పాటుచేసి, నిత్యం పోలీసులు నిఘా పెట్టారు.

ప్రమాదాలు ఇలా..

సూర్యలంక సముద్రతీరంలో అమావాస్యకి, పౌర్ణమికి సముద్రం అటుపోట్లకు గురవుతూ ఉంటుంది. ఆ సమయంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో వీచే గాలులు నేరుగా వస్తే సముద్రం నిలకడగా ఉంటుంది. గాలులు ఏటవాలుగా వీచినప్పుడు సముద్రంలో గుంతలు ఏర్పడతాయి. ఆ గంతల్లో యాత్రికులు పడినప్పుడు అలల తాకిడి వలన సముద్రంలో కొట్టుకుపోతున్నారు. బంగాళాఖాతంలో వాయుగుండం పడినప్పుడు, అల్పపీడనం పడినప్పుడు తీరంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుంది.

వీటితోపాటు సముద్రంలో దక్షిణ గాలి, పడమర గాలులు వీస్తుంటాయి. ఆ సమయంలో సముద్రంలో నీరు నలుపు రంగుగా మారుతుంది. వెంటనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆ సమయంలో సముద్రంలో అలల తాకిడి పెరిగి అలలు వేగంతో వస్తుంటాయి. వీటి వలన ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటుంది.

25 మంది ప్రాణాలు కాపాడం



సూర్యలంక తీరంలో ఎనిమిది నెలల క్రితం సముద్రంలో అలల తాకిడికి గురై ఒకేసారి ఆరుగురు మృతి చెందారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు తీరంలో మృత్యువాతకు గురవుతున్నవారిని కాపాడేందుకు పది మంది గజ ఈతగాళ్లను నియమించారు. ప్రతి 100 మీటర్లకు తీరం వెంబడి విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికి 22 మంది ప్రాణాలు కాపాడారు.

– సుబ్బారావు, మెరైన్ సీఐ

పర్యాటకులను కాపాడటమే మా ధ్యేయం



తీరంలో అలల తాకిడికి గురైన వారిని కాపాడేందుకు పది మందిని తీరంలో విధులు నిర్వర్తించేందుకు నియమించారు. మేము ప్రతి వంద మీటర్లకు ఒకరు చొప్పున విధులు నిర్వర్తిస్తూ తీరంలో ఎవరైనా సరదాగా మునుగుతూ లోతుకు వెళితే వెంటనే అప్రమత్తం చేస్తున్నారు. సముద్రంలోకి మునుగుతుంటే వారిని కాపాడి తీరం ఒడ్డుకు తీసుకొస్తున్నాం. ఇప్పటికి 22 మంది ప్రాణాలు కాపాడాం.

– సురేష్, గజ ఈతగాడు

ఇప్పటికే చాలా ఆలస్యమైంది


జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా



తాడికొండ: అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల రక్తం పీల్చిన చంద్రబాబు అరెస్టు ఇప్పటికే ఆలస్యమైందని గుంటూరు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. శనివారం తాడికొండ మండలం లాం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 29 అవినీతి కేసుల్లో బెయిల్ తెచ్చుకుని బయట తిరుగుతున్న చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేయడంలో సిద్ధహస్తుడని అన్నారు. అవినీతి పాపాల పుట్టపగిలి నేడు అరెస్టు జరిగిందన్నారు. బాబుపై ఉన్న స్టేలన్నీ ఎత్తివేసి పూర్తిస్థాయి విచారణ చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోపిడి చేసిన అనినీతీ సొమ్మును రికవరీ చేయాల న్నారు. వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏపాపం ఎరుగని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని బాబుకు బెయిల్ కోసం రూ.కోట్లు వెచ్చించి వ్యవస్థలను మభ్యపెట్టేందుకు న్యాయవాదులను రంగంలో దించడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ పూర్ణచంద్రబాబు, ఎంపీటీసీ ఆర్.దివ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు తావులేదు

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు



మంగళగిరి: చట్టం తనపని తాను చేసుకుపోతుందని, ఇందులో రాజకీయాలకు తావు లేదని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు స్పష్టం చేశారు. చంద్రబాబు అవినీతికి పాల్పడ్డాడు కాబట్టే సీఐడీ అరెస్ట్ చేసిందన్నారు. ఆధారాలతోనే సీఐడీ అధికారులు చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష తప్పదన్నారు. చంద్రబాబు విషయంలో అన్ని ఆధారాలు ఉండబట్టే సీఐడీ అరెస్ట్ చేసిందన్నారు. టీడీపీ నాయకులు అనవసరంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేయకూడదని హితవుపలికారు.

ఎన్టీఆర్ ఆత్మ శాంతిస్తుంది

నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు



నెహ్రూనగర్: వెన్నుపోటుదారుడు, అవినీతి పరుడైన నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌తో నందమూరి తారకరామారావు(ఎన్టీఆర్) ఆత్మ శాంతించిందని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై ఆ పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ చేస్తున్న రాద్ధాంతంపై శనివారం సంపత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2014లో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన 2 నెలల్లోనే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో రూ.3,356 కోట్ల కుంభకోణానికి తెరతీశారని ఆరోపించారు. దీనిపై పలు ఆధారాలను సేకరించి చంద్రబాబు ప్రమేయం ఉందని రుజువు చేయడంతో శనివారం సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబు అరెస్ట్ కాగానే దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానంలో చంద్రబాబు నాయుడుని కలిసేందుకు తాపత్రయపడటం చూస్తుంటే దత్తపుత్రుడు అన్నదానికి సార్థకత చేకూరిందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రంలో టీడీపీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయడం లేదన్నారు. చంద్రబాబుకి ఐటీ నోటీసులు ఇచ్చారంటే అవి కామనే అన్న పురందేశ్వరికి రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో రాష్ట్రంలో ఒక పీడా పోయిందని, ముఖ్యంగా ఎన్టీఆర్ ఆత్మ శాంతిస్తుందని, ప్రజలు కూడా చంద్రబాబు అరెస్ట్‌తో సంబరాలు చేసుకుంటున్నారన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, నాయకులు గేదెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ





క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు, దర్శనం అనంతరం ఆలయం వెలుపలకు వస్తున్న భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మను దర్శించుకునేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు శనివారం ఇంద్రకీలాద్రికి భారీగా తరలివచ్చారు. వీకెండ్ కావడంతో ఉదయం నుంచి భక్తుల తాకిడి అధికంగానే కనిపించింది. రద్దీ నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. సాదారణ భక్తులతో పాటు శ్రావణ సుముహూర్తపు వేళ ఒక్కటైన నవ వధూవరులు, వారి కుటుంబీకులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన నవ దంపతులకు రూ.500 క్యూలైన్‌లోకి ఉచితంగా అనుమతించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి ఇతర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల వాహనాలతో ఘాట్‌రోడ్డు నిండిపోగా, ఉదయం 9 గంటల నుంచే కొండపైకి ద్విచక్ర వాహనాలు మినహా ఇతర వాహనాలను అనుమతించలేదు. దీంతో కనకదుర్గనగర్, కెనాల్ రోడ్డు, సీతమ్మ వారి పాదాలతో పాటు హెడ్ వాటర్‌వర్క్స్ వద్ద కార్లు, ఇతర వాహనాలను నిలుపుకుని దేవస్థాన బస్సుల్లో కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మహా నివేదన సమర్పించేందుకు అర్ధగంట పాటు అన్ని దర్శనాలు నిలిపివేశారు. దీంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. రద్దీతో అమ్మవారి దర్శనంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం పంచహారతుల సేవలోనూ ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు.

రామకథాగానం మధురాతి మధురం



సీతాకల్యాణం కథను గానం చేస్తున్న జయరాం సుధాకర్

విజయవాడ కల్చరల్: రామకథాగానం మధురాతి మధురం అని విఖ్యాత హరికథా భాగవతార్ గుడిపాటి జయరాం సుధాకర్ అన్నారు. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయదాసు 159 జయంతి ఆయన శిష్యప్రశిష్యులు ఐదురోజులపాటు నిర్వహించే హరికథా ఉత్సవాలు సత్యనారాయణపురంలోని సీతారామా కల్యాణ మండపంలో శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు కార్యక్రమంలో సుధాకర్ ఆదిభట్లనారాయణదాసు రచించిన సంపూర్ణ రామాయణంలోని సీతాకల్యాణం ఘటాన్ని మధురంగా వినిపించారు. మూర్తీభవించిన ధర్మానికి ప్రతిరూపం అని రామజననం నుంచి సీతా కల్యాణం వరకు జరిగిన ఘటనలు వివరించారు. నేమాని నాగలక్ష్మి పార్వతీ కల్యాణం, యడవల్లి సుబ్రహ్మణ్యం భక్తప్రహ్లాద, ముదపాక బాలసుందరం నర్తనశాల, పి.వేదవతి శ్రీకృష్ణరాయబారం కథాగానం చేశారు. కార్యక్రమ కన్వీనర్ బుర్రా పద్మనాభశర్మ భాగవతులను సత్కరించారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 13,511 కేసులు పరిష్కారం

చిలకలపూడి(మచిలీపట్నం): ఉమ్మడి కృష్ణాజిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 13,511 కేసులను పరిష్కరించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌ల ద్వారా లోక్ అదాలత్ నిర్వహించామని పేర్కొన్నారు. 12,819 క్రిమినల్, 224 సివిల్, 143 చెక్‌బౌన్స్, 257 ప్రీలిటిగేషన్ కేసులు, 68 మోటారువాహన ప్రమాద క్లయిమ్‌లను పరిష్కరించామని వివరించారు. 68 మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లకు సంబంధించి రూ.3,22,25,000 నష్టపరిహారంగా ఇచ్చేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయని తెలిపారు. 257 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించి అవార్డులు జారీ చేశామని పేర్కొన్నారు. మచిలీపట్నం కోర్టులో 2,082 కేసులు, విజయవాడ 3,037, గుడివాడ 630, నందిగామ 1056, నూజివీడు 1,300, మైలవరం 192, జగ్గయ్యపేట 783, బంటుమిల్లి 516, కైకలూరు 1,022, తిరువూరు 345, గన్నవరం 988, అవనిగడ్డ 498, మొవ్వ 727, ఉయ్యూరు కోర్టులో 335 కేసులను పరిష్కరించామని పేర్కొన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్ దోహదపడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌ల ద్వారా శనివారం లోక్‌అదాలత్ నిర్వహించారు. మోటారు వాహన ప్రమాద బీమా కేసుకు సంబంధించి చిల్లిముంత వెంకటకృష్ణమోహన్‌కు రూ.1.30 లక్షల చెక్కును జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక చేతుల మీదుగా అందించామన్నారు.

బాబు అరెస్టు సక్రమమే

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం



పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అరెస్ట్ అక్రమమని టీడీపీ నేతలు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదమని శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం విమర్శించారు. గుజ్జనగుండ్లలోని ఆయన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడం అంటే ప్రజలను దోచుకోవడమేనన్న విషయాన్ని మరిచి, అవినీతి చేశారు కాబట్టే సీఐడీ అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. సీఐడీ కాకుండా ఈడీ, జీఎస్టీ వంటి కేంద్ర సంస్థలు సైతం చంద్రబాబు స్కాంను బట్టబయలు చేశాయన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసి భారతదేశ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించాను అని చెప్పుకునే చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారన్నారు. చంద్రబాబు చేసిన తప్పుకు అరెస్ట్ అయితే.. దానికి రాజకీయ రంగు పులమటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు పీఏ శ్రీనివాస్ అకౌంట్‌లోని వందలాది కోట్లు ఎలా వచ్చాయో చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో టీడీపీ నేతల కుట్రలను ప్రజలు నమ్మవద్దన్నారు.

చంద్రబాబు అరెస్టు న్యాయబద్ధమే

గుంటూరు, కృష్ణా జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్



పట్నంబజారు: నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చట్టబద్ధమేనని శాసనమండలి సభ్యుడు, వైఎస్సార్ సీపీ గుంటూరు, కృష్ణా జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ చెప్పారు. శనివారం 'సాక్షి'తో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుకు సంబంధించి అన్ని ఆధారాలతోనే ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం పాలు చేసినందుకు అరెస్టు చేశారన్నారు. చట్టానికి ఏ ఒక్కరూ అతీతులు కాదని, చంద్రబాబు అరెస్టును రాజకీయం చేయడం సరికాదన్నారు. ఆయన అధికారంలో ఉండగా చేసిన ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి స్పష్టంగా అన్ని ఆధారాలు సేకరించిన తరువాత అచ్చన్నాయుడును అరెస్టు చేసి అందులో చంద్రబాబు పాత్ర ఉందని నిర్ధారణకు వచ్చిన అధికారులు చంద్రబాబును విచారణ కోసం అరెస్టు చేశారన్నారు. ఈకేసుకు సంబంధించి ఏదైనా ఉంటే కోర్టులో తన సచ్ఛీలతను చంద్రబాబు నిరూపించుకోవాలన్నారు. మాజీ సీఎంను అరెస్టు చేయడమంటే అంత సామాన్యమైన విషయం కాదని, అన్ని ఆధారాలు పక్కాగా ఉంటేనే సాధ్యపడుతుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో రాజకీయ దురుద్దేశం ఏ ఒక్కటీ లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. టీడీపీ నేతలు హడావుడి సృష్టించడం కేవలం పబ్లిసిటీలో భాగమేనని ఆరోపించారు. చట్టం అందరికి సమానమేనన్న విషయాన్ని గ్రహించాలన్నారు.

గోరుముద్ద ప్రీతి'పాత్ర'ం

- పాఠశాలలకు కొత్త వంటపాత్రలు
- జిల్లాలో 1,536 బడులకు సరఫరా
- చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు శుభవార్త



గోరుముద్ద ఆహార పదార్థాలతో వంటపాత్రలు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శుభవార్త. ఏళ్ల తరబడి పాత, అరకొర వంట పాత్రలతో వంటల చేస్తున్న కార్మికుల కష్టాలు కొద్దిరోజుల్లో దూరం కానున్నాయి. విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం కొత్త వంట పాత్రలు సమకూర్చేందుకు రంగంసిద్ధం చేసింది. పాఠశాలల్లో 'జగనన్న గోరుముద్ద'ను మరింత రుచికరంగా సౌకర్యవంతంగా వండేందుకు వీలుగా వంటపాత్రలు సమకూర్చ నుంది. పల్నాడు జిల్లాలోని 1,536 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు కొత్త వంట పాత్రలు ఇచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం గుంటూరు జిల్లాకు రాగా మరికొద్ది రోజుల్లో పల్నాడు జిల్లాలోని ప్రతి పాఠశాలకూ కొత్త వంట పాత్రలు సర ఫరా కానున్నాయి.

గ్రేడ్‌ల వారీగా పాఠశాలల విభజన

విద్యార్థుల సంఖ్య ఆధారంగా వంటపాత్రలు సమకూర్చేందుకు పాఠశాలలను గ్రేడ్‌లుగా జిల్లా విద్యాశాఖ అధికారులు విభజించారు. 30 మంది విద్యార్థులు లోపు ఉండే పాఠశాలలను ఏ-గ్రేడ్‌గా, 31-50 మధ్య బీ-గ్రేడ్‌గా, 51-150 మధ్య సీ- గ్రేడ్‌గా, 151-250 మధ్య డీ-గ్రేడ్‌గా, 251-400 మధ్య విద్యా ర్థులుండే పాఠశాలలను ఇ-గ్రేడ్ గా, 401 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులుండే పాఠశాలను ఎఫ్-గ్రేడ్‌గా విభజించారు.

వంట పాత్రల పంపిణీ ఇలా..

జిల్లాలో మొత్తం 1,536 పాఠశాలలకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా కొత్త వంట పాత్రలు అందజేస్తారు. వీటిలో 428 ఏ-గ్రేడ్ పాఠశాలలు, 316 బీ - గ్రేడ్ పాఠశాలలకు ఒక స్టీల్ హస్తం, ఒక స్టీల్ బేసిన్, ఐదు కేజీలు, ఎనిమిది కేజీల టబ్బు (అండాలు) ఒక్కొక్కటి, ఒక కళాయి, ఒక గరిట చొప్పున ఇవ్వనున్నారు. 482 సీ-గ్రేడ్ , 145 డీ-గ్రేడ్ పాఠశాలలకు ఒక స్టీల్ హస్తం, ఒక స్టీల్ బేసిన్, ఐదు కేజీలు, ఎనిమిది కేజీలు, 17 కేజీల అండాలు ఒక్కొక్కటి, ఒక కళాయి, ఒక గరిట చొప్పున ఇవ్వనున్నారు. అలాగే 90 ఇ-గ్రేడ్ పాఠశాలలకు, 75 ఎఫ్-గ్రేడ్ పాఠశాలలకు రెడు స్టీల్ హస్తాలు, రెండు స్టీల్ బేసిన్లు, ఐదు కేజీలు, 17 కేజీలు, 25 కేజీల అండాలు ఒక్కొక్కటి, ఒక కళాయి, ఒక గరిట చొప్పున ఇవ్వనున్నారు.

అన్ని పాఠశాలలకు వంట పాత్రలు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు జగనన్న గోరు ముద్ద పథకంలో భాగంగా పల్నాడు జిల్లాలోని 1,536 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో వంట ఏజెన్సీ మహిళలు మధ్యాహ్న భోజనాలను వండుతున్నారు. ఆయా పాఠశాలలన్నింటికీ విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేసుకొని కొత్త వంట పాత్రలు ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. కొద్దిరోజుల్లో వంట సామగ్రి రానుంది. వచ్చిన వెంటనే ఆయా పాఠశాలలకు కొత్త పాత్రలను అందజేస్తాం.

– బత్తుల శ్రీనివాసరెడ్డి, ఏడీ, ఎమ్‌డీఎమ్, పల్నాడు జిల్లా